విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్‌ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 26-07-2025 | సంపుటి : 11 | సంచిక : 174 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# కర్నూలులోని టెస్టింగ్ రేంజ్‌లో డ్రోన్ మిసైల్ ప్రయోగంపై సీఎం చంద్రబాబు హర్షాతిరేకాలు



అమరావతి, జులై, 25: కర్నూలులోని టెస్టింగ్ రేంజ్‌లో డీఆర్‌డీఓ డ్రోన్ ద్వారా మిసైల్‌ను విజయవంతంగా ప్రయోగించడంపై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మన దేశ రక్షణ పర్యావరణ వ్యవస్థ వృద్ధికి దోహదపడటం ఆంధ్రప్రదేశ్ కు గర్వంగా ఉందని చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ (ఔుంఫీ)లో జంఎ-లాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ క్షిపణి పరీక్ష విజయవంతం చేసిన శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలకు సీఎం ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. మన దేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగని సీఎం అభివర్ణించారు. జఒఖఉఓ-ఎ3 విజయం ఆత్మనిర్భర్ భారత్ నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని చంద్రబాబు అన్నారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన ట్వీట్ కు ప్రతిస్పందనగా చంద్రబాబు ఈ సందేశమిచ్చారు.ఇదిలా ఉండగా, భారత రక్షణ రంగ పరిశోధన సంస్థ (డీఆర్‌డీఓ) మరో విజయాన్ని అందుకుంది. డ్రోన్ ద్వారా ప్రిసిషన్ గైడెడ్ మిసైల్-వీ3ని (యూఎల్‌పీజీఎమ్) విజయవంతంగా ప్రయోగించింది. కర్నూల్‌లోని నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్‌లో ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ ప్రయోగంలో డీఆర్‌డీఓతోపాటు రక్షణ రంగానికి చెందిన పలు సంస్థలు పాల్గొన్నాయి. పరీక్ష విజయవంతం కావడంపై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. స్వదేశీ రక్షణ రంగ సామర్థ్యాల అభివృద్ధికి ఈ ప్రయోగం గొప్ప ప్రోత్సాహకమని వ్యాఖ్యానించారు.మరోవైపు టాలీవుడ్ నటుడు నారా రోహిత్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పారు చంద్రబాబు. ఆరోగ్యం, ఆనందంతో కూడిన విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.అటు, టాలీవుడ్ నటులు కైకాల సత్యనారాయణ జయంతి సందర్భంగా కైకాలను గుర్తు చేసుకున్నారు చంద్రబాబు. 'సుమారు 800 చలన చిత్రాలలో వైవిధ్యమైన పాత్రలను పోషించి సినీ అభిమానులను ఆరు దశాబ్దాలపాటు మెప్పించిన పరిపూర్ణ నటులు, తెలుగుదేశం పార్టీ మాజీ పార్లమెంట్ సభ్యులు కైకాల సత్యనారాయణ జయంతి సందర్భంగా ఆయన కళాసేవను, ప్రజాసేవను స్మరించుకుందాం' అని తన ఎక్స్ ఖాతాలో చంద్రబాబు పోస్ట్ చేశారు.మరోవైపు చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అయిన నారా భువనేశ్వరి కూడా నారా రోహిత్ కు బర్త్ డే విషెస్ చెప్పారు. ఆయురారోగ్య ఆనందాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై వైఎస్ షర్మిల విమర్శలు

ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నిబంధనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు? అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. 'చంద్రబాబు గారు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు.ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?. రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణం కల్పిస్తే మీకు జరిగే నష్టం ఏంటి?. రాష్ట్రంలో రోజుకు 16 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని ఆర్టీసీ చెప్తుంది. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకి వెళ్లడానికి ఉచితం ఎందుకు ఇవ్వరు?. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణం కల్పించండి' అని డిమాండ్ చేశారు వైఎస్ షర్మిల.

# సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం




అమరావతి, జులై 25: తన అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. జీరో పావర్టీ పీ4పై సమీక్షలో భాగంగా శుక్రవారం నాడు సచివాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చఎంఎఓజీతీజీణజీటజీతీబతి క్యాప్షన్‌తో పీ4 లోగోను ఆయన ఆవిష్కరించారు.అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు వివరించారు. బంగారు కుటుంబాలకు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో పీ4 మార్గదర్శులుగా ముఖ్యమంత్రితోపాటు ఆయన కుటుంబసభ్యులు భాగస్వాములుగా మారారు. ఈ కాన్ఫరెన్స్‌కు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నియోజకవర్గాల స్పెషల్ ఆఫీసర్లు హాజరయ్యారు.

# ఎలక్ట్రానిక్స్ తయారీలో రంగంలో చైనా పెట్టుబడులకు సానుకూల సంకేతాలిచ్చిన భారత్




న్యూఢిల్లీ, జూలై 25 : ఎలక్ట్రానిక్స్ తయారీలో రంగంలో చైనా పెట్టుబడులకు భారతదేశం సానుకూల సంకేతాలను పంపుతోంది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఇరుదేశాలు ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడేలా అడుగులు వేస్తున్నందున ఇది సాకారమయ్యే సూచనలు బలంగా కనిపిస్తున్నాయి. ప్రపంచంలోనే ఎలక్ట్రానిక్స్ తయారీలో చైనాది పైచేయి. చైనా ప్రస్తుతం ఈ రంగంలో 60% ఆధిపత్యం చెలాయిస్తోంది. ఈ క్రమంలో భారత్ కూడా ఎలక్ట్రానిక్స్ రంగంలో మరింత ముందుకు సాగాలని ప్రయత్నిస్తోంది. కావున చైనాతో కలిసి ముందుకు వెళ్లడం భారత్ కు ఉపయుక్తంగా ఉంటుందని చెబుతున్నారు.తాజాగా, చైనీయులకు టూరిస్ట్ వీసాల పునఃప్రారంభ ప్రక్రియను భారత్ చేపట్టడం, భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఇటీవల చైనా పర్యటన కారణంగా ఇరు దేశాల మధ్య మళ్లీ స్నేహపూర్వక వాతావరణం కనిపిస్తోంది. డిక్సన్ టెక్నాలజీస్ సంస్థ చైనాకు చెందిన పలు సంస్థలతో భాగస్వామ్యాలను మరింత వేగవంతం చేస్తోంది. అటు, చైనీస్ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ వివోతో జాయింట్ వెంచర్ కూడా ముందుకు సాగుతోంది. అటు, ఫాక్స్‌కాన్ సంస్థ చైనీస్ కార్మికులను వెనక్కి పిలిపించడం అంశం కూడా భారత ఎలక్ట్రానిక్స్ పరిశ్రమపై పెద్దగా ప్రభావం చూపదని చెబుతున్నారు. దీంతోపాటు, అరుదైన భూ అయస్కాంతాలకు సంబంధించిన దిగుమతి పరిమితులపై చైనా నుంచి సడలింపులు ఉంటాయని భావిస్తున్నారు.

# రాష్ట్రంలో ఆయుష్ సేవలువిస్తృతం

## 358 మంది వైద్యులు, సిబ్బంది నియామకానికి ఆమోదం

అమరావతి,జూలై25(ఆర్ఎన్ఎ):గత ప్రభుత్వ వైఖరికి భిన్నంగా రాష్ట్రంలో ఆయుష్ సేవలను విస్తృతం చేయడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా ఈ విభాగంలో 358 మంది వైద్యులు, ఇతర సిబ్బందిని వెంటనే నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. 71 మంది డాక్టర్లు, 26 మంది జిల్లా ప్రోగ్రాం మేనేజర్లు, 90 మంది పంచకర్మ థెరపిస్టులతో పాటు- మొత్తం 358 మందిని సత్వరమే నియమించడానికి వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనా కాలంలో ఆయుష్ సేవలపై కేలవం రూ.37 కోట్లు- మాత్రమే ఖర్చు చేసి ఈ రంగాన్ని నిర్లక్ష్యం చేశారు. దీనికి భిన్నంగా వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో 2024-25 సంవత్సరానికి రాష్ట్రానికి కేంద్రం రూ.83 కోట్లు- మంజూరు చేసింది. 2024-25 సంవత్సరానికి కేంద్రం ఆమోదించిన స్టేట్ యానువల్ యాక్షన్ ఎ÷-లాన్ లో భాగంగా పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో 2025-26 సంవత్సరానికి రాష్ట్రంలో ఆయుష్ మిషన్ కింద రూ.250 కోట్ల మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. ఈ స్థాయిలో ఆయుష్ సేవల విస్తరణ జరుగుతున్న నేపథ్యంలో ఈ విభాగంలో సిబ్బంది కొరతపై మంత్రి సమీక్షించి, తక్షణమే 358 పోస్టుల్ని భర్తీ చేయాలని నిర్ణయించారు.

# ఐదోరోజూ సాగని పార్లమెంట్

## ఉభయ సభల్లో విపక్షాల నిరసన

## సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు

న్యూఢిల్లీ,జూలై25: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదవరోజు శుక్రవారం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే వాయిదా పడ్డాయి. దీంతో సభ సోమవారానికి వాయిదా పడ్డాయి. బీహార్ ప్రత్యేక ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ పై ప్రతిపక్షాలు నిరసన చేపడుతుంటే..చర్చ జరిపేందుకు అనుమతిని ఇవ్వకుండా ప్రభుత్వం మొండిపట్టు పడుతోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నలుగురు కన్నా ఎక్కువ సభ్యులు ఉన్న పార్టీల లోక్‌సభ ఫ్లోర్ లీడర్లతో సమావేశాలు నిర్వహించారు. సమావేశం తర్వాత, ఏకాభిప్రాయం కుదిరిందని అన్నారు. లోక్‌సభ ఆపరేషన్ సిందూర్ గురించి సోమవారం చర్చ జరపనున్నట్లు తెలిపారు. సభ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో ఎస్ఐఆర్ సవరణ అంశాన్ని లేవనెత్తడానికి యత్నించారు. వారిలో చాలా మంది నినాదాలు చేపట్టారు. స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేందుకు అనుమతించమని చెప్పారు. ప్రతిపక్షాలు సభలో నినాదాలు చేపట్టడంతో పాటు- ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సభను మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా వేశారు. ముందుగా సభ ప్రారంభమైన వెంటనే తమిళనాడు నుండి కొత్తగా ఎన్ని-కై-న కమల్‌హాసన్, రాజాతి, ఎస్.ఆర్.శివలింగం, పి.విల్సన్‌లు ప్రమాణస్వీకారం చేశారు. బీహార్ ఎస్ఐఆర్ సహా వివిధ అంశాలపై చర్చను డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రారు తిరస్కరించారు. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలసకార్మికులపై వివక్ష, భారత్ - యుకెల మధ్య టిఎస్ఎ ఒప్పందం వంటి వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ రూల్ 267 కింద 28 నోటీ-సులిచ్చారు. మధ్యాహ్నం 12గంటల వరకు సభ వాయిదా పడింది.



# రాజధాని అమరావతిపై దుష్ప్రచారాలు

## పనిగట్టుకుని చేసేవాటిని నమ్మకండి

## అమరావతి నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నారాయణ



అమరావతి,జూలై25: రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నారాయణ అన్నారు...ప్రజలకు,అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు.అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి...సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు,గెజిటెడ్ అధికారులు టైప్ -1,-టైప్ -2,గ్రూప్ -డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు... అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నేలపాడులో మీడియాతో మంత్రిమాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది...ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది...అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది...పాత -టె-ండర్లు రద్దు చేయలేదు.కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు...న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీ-లు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది..ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ-చెన్నై,ఐఐటీ- హైదరాబాద్ నిపుణులతో కమిటీ-లు వేసాం...ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం...ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు...అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి...నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం...వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది...మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది...ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు- నిర్మిస్తున్నాం... వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది...మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది...భవనాల నిర్మాణాలతో పాటు- రోడ్లు,తాగునీరు,డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది..కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం...ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయి...ముందుగా ఈ రెండు యూనివర్శిటీ-లు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటు-లోకి తీసుకురానున్నాయి.. స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటు-చేయనున్నాయి...ఇలా అమరావతి నిర్మాణం అన్ని వసతులతో పూర్తిచేస్తున్నామన్నారు మంత్రి నారాయణ. రాజధానికి భూములిచ్చిన రైతులకు తిరిగిచ్చిన ప్లాట్లలో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు...వర్షాల వల్ల కొంచెం ఇబ్బంది ఉందని....ఆయా పనులకు ఇప్పటికే టెండర్లు కూడా పూర్తి చేసామని అన్నారు...

# సంపాదకీయం

శనివారం 26-07-2025

## ఏడాదిలో 23 వేలకోట్లు

ప్రస్తుత కాలంలో డిజిటల్ ప్రపంచం రోజురోజుకు విస్తరిస్తోంది. ప్రజలు అనేక పనుల కోసం నెట్ ఉపయోగిస్తున్నారు, అదే సమయంలో సైబర్ నేరాలు కూడా పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలో పలు యాప్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని కేంద్ర సూచించింది. రోజురోజుకూ ఓ వైపు డిజిటల్ వినియోగం పుంజుకుంటున్న నేపథ్యంలో మరోవైపు సైబర్ నేరాలు కూడా పెరిగిపోతున్నాయి. సైబర్ కేటుగాళ్లు సామాన్య ప్రజలను మోసం చేయడానికి కొత్త కొత్త మార్గాలను ఉపయోగిస్తున్నారు. కొంత మందికి వాటి గురించి అవగాహన లేకపోవడం వల్ల ఈ నేరాలకు బలవుతున్నారు. కొందరు తెలియకుండానే వారి ఫోన్‌లను నేరస్తులకు అనుమతి ఇస్తున్నారు సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఎప్పుడూ ఎవరో ఒకరు మోసగాళ్ల బారిన పడుతున్న వార్తలు వింటూనే ఉన్నాం. ఇటీవల కేంద్ర హోం మంత్రిత్వ శాఖ లోక్‌సభలో వెల్లడించిన గణాంకాల ప్రకారం.. గతేడాది సైబర్ మోసగాళ్లు దేశవ్యాప్తంగా ప్రజల నుంచి ఏకంగా రూ.22,845 కోట్లను అక్రమంగా దోచుకున్నారు. ఇది ఏపీ రాజధాని అమరావతి కోసం ప్రభుత్వం ఖర్చు పెడుతున్న దాని కంటే ఎక్కువ. 2023లో సైబర్ నేరాల వల్ల రూ.7465 కోట్ల నష్టం జరగ్గా, 2024లో ఇది ఏకంగా 206 శాతం పెరిగినట్లు స్పష్టమవుతోంది. ఈ పెరుగుదల సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఎంతగా పెరిగిపోయాయో తెలియజేస్తోంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లోక్‌సభలో మాట్లాడుతూ.. నేషనల్ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్లో మొత్తం 36.40 లక్షల ఆర్థిక మోసాల కేసులు నమోదయ్యాయని తెలిపారు. 2023లో ఆర్థిక మోసాలకు సంబంధించి 24.4 లక్షల కేసులు నమోదయ్యాయి. ఈ సంఖ్యను బట్టి చూస్తే ప్రతేడాది ప్రజలు మోసపోతున్న ఘటనలు పెరుగుతున్నాయని స్పష్టమవుతోంది. నమోదైన మొత్తం సైబర్ నేరాల కేసుల సంఖ్యను పరిశీలిస్తే, 2024లో 22.7 లక్షల కేసులు నమోదయ్యాయి. కాగా, 2023లో ఈ సంఖ్య 15.9 లక్షలు మాత్రమే. ఇది ఏకంగా 42 శాతం పెరుగుదలను సూచిస్తోంది. ఇది నిజంగా షాకింగ్ విషయమే. ఈ గణాంకాలు సైబర్ సేఫ్టీ పట్ల మనం ఎంత అప్రమత్తంగా ఉండాలో తెలియజేస్తున్నాయి. సైబర్ నేరాలను అరికట్టడానికి భారత ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది 2019లో ప్రారంభించింది. ఆర్థిక మోసాలను వెంటనే నివేదించడానికి, మోసగాళ్లు డబ్బును దారి మళ్లించకుండా నిరోధించడానికి ప్రభుత్వం 2021లో సీఎఫ్?సీఎఫ్?ఆర్ఎంను ప్రారంభించారు. సీఎఫ్?సీఎఫ్?ఆర్ఎం ఇప్పటివరకు 17.8 లక్షలకు పైగా ఫిర్యాదులలో రూ.5489 కోట్లకు పైగా డబ్బును కాపాడగలిగింది. అంటే, మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా డబ్బును తిరిగి పొందడానికి అవకాశం ఉంది. సైబర్ నేరగాళ్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. పోలీస్ అధికారుల సమాచారం ఆధారంగా కేంద్ర ప్రభుత్వం 9.42 లక్షలకు పైగా సిమ్ కార్డులను, 2,63,348 ఐఎంఈఐ నంబర్‌లను బ్లాక్ చేసింది. పోలీసులు ఇప్పటివరకు 10,599 మంది నిందితులను అరెస్టు చేశారు. దుబాయ్, చైనా, కంబోడియా, తైవాన్ వంటి దేశాల నుండి సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అయితే విదేశాలలో కూర్చొని ఉన్న సైబర్ మోసగాళ్ళు భారతీయ బ్యాంకు ఖాతాల ద్వారా మోసం చేస్తున్నారు. కోట్ల రూపాయల లావాదేవీలు చేయడానికి కరెంట్ ఖాతాలను ఉపయోగిస్తున్నారు. ఈ సైబర్ మోసగాళ్ల డబ్బు లావాదేవీల కోసం బ్యాంకు ఖాతాలను విక్రయించే ముఠా గుట్టు రట్టయింది. బ్యాంకు ఖాతాలను అమ్ముతున్న నిందితులు బెంగళూరు, బెంగళూరు గ్రామీణ ప్రాంతాలకు చెందిన సునీల్, ప్రకాష్, లక్ష్మీశ పుట్టస్వామయ్యలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నిందితులకు విదేశాల్లో ఉన్న సైబర్ మోసగాళ్లతో సంబంధాలు ఉన్నాయి. నిందితులు బెంగళూరు, తుమకూరు, రామనగర, బెంగళూరు గ్రామీణ ప్రాంతాల్లోని రోజువారీ కూలీ కార్మికులు, మురికివాడల నివాసితులకు రూ.5,000 ఇచ్చి, వారి ఆధార్ కార్డులను ఉపయోగించి సిమ్ కార్డులు, చిన్న పారిశ్రామిక వ్యవస్థాపకులుగా చెప్పుకునే పత్రాలను సృష్టించేవారు. తర్వాత వారు దానిని ఉపయోగించి జాతీయం చేసిన బ్యాంకుల్లో కరెంట్ ఖాతాలను తెరిచారు. ఆపై వారు బ్యాంకు ఖాతాలను, లింక్ చేసిన సిమ్ కార్డులను మోసగాళ్లకు ఇచ్చేవారు. ప్రతి ఖాతాను సైబర్ మోసగాళ్లకు రూ.50,000 కు అమ్మేవారు. ఈ ముఠా ఇప్పటివరకు 357 బ్యాంకు ఖాతాలను విక్రయించింది. సైబర్ మోసగాళ్లు ఈ బ్యాంకు ఖాతాల నుండి రూ.150 కోట్ల లావాదేవీలు చేశారు. నకిలీ బ్యాంకు ఖాతాలను తెరవడంలో కొంతమంది బ్యాంకు సిబ్బంది, మేనేజర్లు కూడా పాల్గొన్నారని దర్యాప్తులో వెల్లడైంది. సైబర్ మోసగాళ్ళు తాము మోసం చేసిన డబ్బులో 30 శాతం భారతదేశంలో ఖర్చు చేశారు. మిగిలిన 70 శాతం డబ్బును హవాలా ద్వారా బదిలీ చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసును ప్రస్తుతం సీసీబీ సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ మోసగాళ్లు రోజుకో కొత్త పద్ధతిలో మోసాలకు పాల్పడుతున్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి. అనుమానాస్పద లింకులు, ఈమెయిల్‌లకు దూరంగా ఉండాలి. కొత్త యాప్‌ను ఇన్‌స్టాల్ చేసేటప్పుడు అది కొన్ని అనుమతులు అడుగుతుంది. చాలా మంది వాటిని చదవకుండా అన్నింటికీ అనుమతించు అని ఒప్పుకుంటారు. ఇది చాలా ప్రమాదకరమని కూడా హెచ్చరించారు. స్క్రీన్ షేరింగ్ యాప్‌లు మీ ఫోన్‌లోని అన్ని కార్యకలాపాలను నేరస్తులకు చూపిస్తాయని ప్రస్తావించారు. ఉదాహరణకు, మీరు బ్యాంకు లావాదేవీలు చేస్తున్నప్పుడు వచ్చే ఓటీపీలను వారు చూసే అవకాశం ఉంది. అందుకే యాప్‌లకు అనుమతులు ఇచ్చే ముందు జాగ్రత్తగా చూసి పర్మిషన్ ఇవ్వాలన్నారు.

# మెడికల్ లీవ్ లో పైలెట్లు

ముంబై, జూలై 25, అహ్మదాబాద్‌లో జరిగిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ దుర్ఘటన తర్వాత నాలుగు రోజుల్లో 100 మందికిపైగా ఏయిరిండియా పైలట్లు మెడికల్ లీవ్ తీసుకున్నట్టు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటన చేసింది. కేంద్ర పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహుల్ గురువారం లోక్‌సభలో ప్రసంగిస్తూ.. 274 మంది ప్రాణాలు కోల్పోయిన ఈ విషాద ఘటనపై పైలట్ల మానసిక ఆరోగ్యాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. విమాన ప్రమాదం జరిగిన రోజే 51 మంది పైలట్లు, 61 మంది ఫ్లైట్ ఆఫీసర్లు లీవ్ పెట్టడం ప్రభుత్వం దృష్టిని ఆకర్షించింది. ఇటువంటి ఘటనల తర్వాత సిబ్బందిలో మానసిక ఒత్తిడిని గుర్తించి, దాన్ని సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది'' అని మంత్రి వ్యాఖ్యానించారు. 2023 ఫిబ్రవరిలోనే కేంద్రం అన్ని ఎయిర్‌లైన్స్‌కు పలు సూచనలు చేసింది. వైద్య పరీక్షల సమయంలో పైలట్ల మానసిక ఆరోగ్యాన్ని అంచనా వేయడం, పైలట్లు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లకు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, పియర్ సపోర్ట్ గ్రూపులు ఏర్పాటు చేసి, పైలట్లు, ఏటీసీలకు మానసిక ఒత్తిడిని గుర్తించేందుకు, ఎదుర్కొనేందుకు సహాయం చేయాలని సూచించింది. కాగా, సిబ్బంది విశ్రాంతి, శిక్షణ, ఆపరేషన్ లోపాలపై డీజీసీఏ నుంచి నాలుగు షోకాజ్ నోటీసులు అందినట్టు ఎయిరిండియా ధ్రువీకరించింది. గతేడాది తమ సంస్థ అందజేసిన స్వచ్ఛంద నివేదిక ఆధారంగా ఈ నోటీసులు జారీ అయినట్టు తెలిపింది. ఎయిరిండియా ప్రతినిధి స్పందిస్తూ: 'మా స్వచ్ఛంద నివేదికల ఆధారంగా వచ్చిన నోటీసులే... వాటికి తగిన విధంగా స్పందిస్తాం? సిబ్బంది, ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీలేదు' అన్నారు. కాగా, గత ఆరు నెలల్లోనే ఎయిరిండియాకు 13 భద్రతా ఉల్లంఘనల నోటీసులు రావడం గమనార్హం. రెండు రోజుల కిందట హాంకాంగ్ నుంచిడి ఢిల్లీకి వచ్చిన ఎ321 విమానంలో ల్యాండ్ అయిన కాసేపటికే మంటలు చెలరేగాయి. దీనికి ముందు రోజు కోచి–ముంబయి ఫ్లైట్ రన్‌వే అదుపుతప్పడంతో ఇంజిన్ కవర్ దెబ్బతింది. అలాగే, ఢిల్లీ–కోల్‌కతా విమానం చివరి నిమిషంలో టేకాఫ్ నిలిచిపోయింది. ఇలా వరుస ఘటనలు ఎయిరిండియా విమానాల్లో భద్రతపై ఆందోళనకు గురిచేస్తున్నాయి. అటు, అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్స్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక నివేదిక అందజేసింది. పైలట్లు ఇంధనం స్విచ్ఛ్ ఆఫ్ చేసినట్టు కాక్‌పిట్ వాయిస్ రికార్డులో ఉందని విదేశీ మీడియా కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలను పైలట్ల సంఘం, విమానయాన నిపుణులు తీవ్రంగా ఖండిస్తున్నారు. బోయింగ్ విమానాలు నడుపుతున్న అన్ని దేశీయ విమానయాన సంస్థలకు ఇంధన స్విచ్‌లను పరీక్షించాలని డీజీసీఏ ఆదేశించింది.

# 430 కోట్లతో సిటీలో ఐకానిక్ బ్రిడ్జి

హైదరాబాద్, జూలై 25, తెలంగాణంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ప్రపంచ స్థాయి మౌలిక సౌకర్యాలు కల్పించి.. దాన్ని విశ్వనగరంగా నిలిపేందుకు ప్రణాళికలు రచిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందుకోసం వేల కోట్ల రూపాయల ఖర్చుతో అనేక ప్రాజెక్టులు ప్రారంభించింది. ఈ క్రమంలో తాజాగా రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసకుంది. భాగ్యనగరంలో మరో ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సుమారు 430 కోట్ల రూపాయల ఖర్చుతో దీన్ని నిర్మించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భాగ్యనగరంలోని చారిత్రక మీరాలం చెరువుపై.. రూ.430 కోట్లతో.. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి రేవంత్ సర్కార్ ఆమోదం తెలిపింది. మూసీ నది అభివృద్ధి సంస్థ(ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో ఈ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు రాష్ట్ర పురపాలకశాఖ గురువారం అనుమతి మంజూరు చేసింది. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఎంఆర్‌డీసీఎల్ ఎండీ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు. అలానే బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, టెండరు ప్రక్రియను ఆలస్యం చేయకుండా.. వెంటనే ప్రారంభించాలని తెలిపారు. ఐకానిక్ బ్రిడ్జి నమూనాను.. ముందుగా ఐఐటీ హైదరాబాద్, జేఎన్‌టీయూ, వరంగల్ నిట్ వంటి ప్రముఖ సంస్థలు పరిశీలించి.. నిపుణుల ఆమోదం పొందాక.. నిర్మాణ పనులు ప్రారంభించాలని పురపాలకశాఖ తెలిపింది..ప్రభుత్వం మీరాలం చెరువుపై నిర్మించ తలపెట్టబోయే ఐకానిక్ బ్రిడ్జి పొడవు 2.5 కి.మీ ఉండనుంగా.. వెడల్పు 16.5 మీటర్లు ఉండనుంది. ఈ బ్రిడ్జిని.. చెరువుకు పశ్చిమాన ఉన్న చింతల్‌మెట్, తూర్పున శాస్త్రిపురం నుంచి సాగిపోయే బెంగళూరు నేషనల్ హైవేను కలిపేలా నిర్మించనున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల చింతల్‌మెట్, శాస్త్రిపురం, అత్తాపూర్, కిషన్‌బాగ్, బహదూర్‌పుర ప్రాంతాల్లోని వాహనదారులకు.. అలానే చింతల్‌మెట్ నుంచి బెంగళూరు ఎన్‌హెచ్ ద్వారా ఎయిర్ పోర్ట్‌కి వెళ్లే వారికి ప్రయోజనం కలగనుంది. త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. నిజాం కాలంలో ఈ చెరువును నిర్మించారు. భాగ్యనగర వాసుల దాహం తీర్చేందుకు మూడో నిజాం ఈ చెరువును నిర్మించారు. చెరువు నిర్మాణం పనులు జులై, 1804లో ప్రారంభం అయ్యి రెండేళ్ల వ్యవధిలో అనగా 1806లో పూర్తయ్యాయి. నిజాం సంస్థానంలో దివాన్‌గా పని చేసిన మీర్ ఆలం బహదూర్ పేరును ఈ చెరువుకు పెట్టారు. ఈ చెరువు కట్ట నిర్మాణం అర్ధ చంద్రాకారంలో ఉండి జనాలను విపరీతంగా ఆకట్టుకుంటుంది. చెరువు మధ్యలో మూడు దీవులుంటాయి. చెరువు నిర్మించినప్పుడు దీని విస్తీర్ణం 600 ఎకరాలు కాగా.. ప్రస్తుతం అది 450ఎకరాలకు పరిమితమైంది. ఈ చెరువు దిగువన జంతు ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. ఈ రెండింటిని ఐకానిక్ బ్రిడ్జితో అనుసంధానం చేసి.. పర్యాటకులను ఆకట్టుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

# రేవంత్ క్లియర్ కట్ పిక్చర్...

హైదరాబాద్, జూలై 25, మిగతా పార్టీల సంగతి ఎలా ఉన్నా.. కాంగ్రెస్ పార్టీలో పొలిటికల్ ఈక్వేషన్స్ చాలా సులభంగా మారిపోతుంటాయి. అప్పటిదాకా పార్టీ జెండా మోసిన వాళ్లు.. పార్టీ గద్దె కట్టినవాళ్లు.. కేసులు ఎదుర్కొన్న వాళ్ళు పక్కకు వెళ్లి పోతారు. మధ్యలో వచ్చినవాళ్లు.. లాబీయింగ్ చేసినవాళ్లు.. పార్టీ పెద్దల అవసరాలు తీర్చిన వాళ్ళు ఒక్కసారిగా మందు వరుసలోకి వస్తారు. ఇదేదో మేము చేస్తున్న ఆరోపణ కాదు. ఇటీవల కాలంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని.. ఆ పార్టీలో పని చేస్తున్న సీనియర్ నాయకులు అంటున్న మాట. సరే ఇప్పుడు రాజకీయాలు అనేవి పూర్తిగా డబ్బుమయం అయిపోయాయి. పార్టీ పెద్దల అవసరాలు తీర్చిన వాళ్లకే పీఠాలు దక్కుతున్నాయి. కాంగ్రెస్ మాత్రమే కాదు, అన్ని పార్టీలలో పరిస్థితి దాదాపు ఇలానే ఉంది. ఇక ప్రాంతీయ పార్టీలో అయితే ఆ లెక్కలు వేరే విధంగా ఉంటాయితెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. రేవంత్ ముఖ్యమంత్రి అ కొనసాగుతున్నారు. అధిష్టానం పెట్టిన అనేక శల్య పరీక్షలు దాటుకుని ఆయన ఇక్కడదాకా వచ్చారు. ఇప్పుడిప్పుడే పరిపాలన మీద తన పట్టును నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో కొన్ని వైఫల్యాలు ఉండవచ్చు.. కొన్ని సానుకూలతలు ఉండవచ్చు. కాకపోతే మీడియా కావాల్సింది వైఫల్యాలు మాత్రమే. ఎందుకంటే మీడియా అనేది పాజిటివిటీకి దూరంగా ఉంటుంది. మీడియా లక్షణం కూడా అదే.. ఇక ప్రస్తుతం రేవంత్ ఢిల్లీలో ఉన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఢిల్లీ వెళ్లడం ఇది 49వ సారి. ఆయన ఒక ముఖ్యమంత్రి కాబట్టి.. కేంద్రంతో సంప్రదింపులు ఉంటాయి కాబట్టి వెళ్తున్నారు. అందులో తప్పు పట్టడానికి లేదు. తప్పు అని చెప్పడానికి లేదు. ఆయనేం గులాబీ దళపతి కాదు కదా.. పైగా తను డెమొక్రటిక్ అని చెబుతున్నాడు కాబట్టి తెలంగాణ ముఖ్యమంత్రికి అది తప్పదు. ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి రేవంత్ కాంగ్రెస్ పెద్దలను కలుస్తున్నప్పటికీ.. ఎందుకో రాహుల్ ఈ మధ్య రేవంత్ మీద అలక పూనినట్టు కనిపిస్తున్నాడు. ఎలాగూ గులాబీ పార్టీ మీడియా.. ఆ పార్టీ నాయకులు ఈ వ్యవహారాన్ని నెగిటివ్ గానే చూస్తారు. అవకాశం దొరికింది కాబట్టి ఇంకా పెట్రోల్ పోస్తారు. ఆ మంటల్లో రాజకీయాలను చేస్తుంటారు. పైగా అధికారం పోయిన తర్వాత గులాబీ పార్టీ అత్యంత ప్రజాస్వామిక లక్షణాలను పుణికి పుచ్చుకుంటున్నది. అందువల్లే తెలంగాణ ముఖ్యమంత్రి తీరు నియంతలాగా ఉందని చెబుతోంది.. పాపం అధికారంలో ఉన్నప్పుడు భారత రాష్ట్ర సమితి ఎలా పరిపాలించిందో తెలంగాణ ప్రజలకు తెలియదా. అందు గురించే కదా పార్లమెంట్ ఎన్నికల్లో 0 ఫలితాలు ఇచ్చింది. అయినా కూడా భారత రాష్ట్ర సమితి గొప్పలు చెప్పుకుంటుంది. మీద తెలంగాణ మొత్తాన్ని బాగు చేసినట్టు డాంబికాలు పలుకుతోంది. ఇక హస్తినలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రికి చాలా కాలం తర్వాత రాహుల్ మోక్షం కల్పించారు. ఒక సీట్లో తను కూర్చుని.. మరో సీట్లో మల్లికార్జున కార్గే.. ఇంకో సీట్లో రేవంత్.. ఎదురుగా ఉన్న సీట్లో భట్టి కూర్చున్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాలపై చర్చించారు.. కులగణన.. ఇతర అంశాలపై మాట్లాడారు.. అంతర్గత విషయాలు ఏం చర్చించారో తెలియదు. ఏ అంశాలు చర్చకు వచ్చాయో తెలియదు. మొత్తానికి ఈ ఫోటో ద్వారా రేవంత్ తన మీద వస్తున్న విమర్శలకు సమాధానం చెప్పారు. తన మీద ఉన్న ఒత్తిడిని ఒక్కసారిగా తగ్గించుకున్నారు. తద్వారా రాహుల్ తనకు దూరం కాదని.. తానేమి రాహుల్‌ను కాదని పోవడం లేదని రేవంత్ నిరూపించారు. రాహుల్ కూడా రేవంత్ తో సరదాగా మాట్లాడారని ఢిల్లీ వర్గాలు అంటున్నాయి.

## సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించండి.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి, సంక్షేమ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు నాణ్యమైన భోజనం, విద్యాబ్యాసం జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఐడిఓసి సమావేశ మందిరంలో విద్యా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, డీసీఓలు, ప్రత్యేక అధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు వసతి గృహాల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో వసతి గృహాలు, పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రత్యేక అధికారు లు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని స్పష్టం చేశారు. వసతి గృహాల్లోను, పాఠశాలల్లోను ఆహార నాణ్యతలు పాటించేందుకు ఆహార కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏదేని ఇబ్బందులతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపేలా కౌన్సిలింగ్ చేయాలని స్పష్టం చేశారు. మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, వసతి గృహాల తనిఖీ అధికారులు, మండల విద్యా శాఖ అధికారులు నిరంతరం వసతి గృహాలు, పాఠశాలలు తనిఖీ చేస్తూ భోజన నాణ్యత, విద్యాబోధన పర్యవేక్షణ చేయాలన్నారు. గీజర్లు, ఫాన్స్, లైట్లు ఇచ్చామని నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్రమం తప్పక విద్యార్థుల కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థుల ఏదేని ఇబ్బందులకు గురైతే సంబంధించిన అధికారులు బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని తెలిపారు.

# వైస్ ప్రెసిడెంట్ రేసులో....

న్యూఢిల్లీ, జూలై 25, భారత రాజకీయాల్లో ఇప్పుడు తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరు అనే చర్చ జోరుగా సాగుతోంది. ఇటీవలే మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఖాళీ అయిన ఈ అత్యున్నత పదవికి సంబంధించి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తమ వ్యూహాన్ని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. పార్టీలోని కీలక వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం.. తదుపరి ఉపరాష్ట్రపతి బీజేపీ నుంచే అవుతారని తెలుస్తోంది. అంతేకాదు ఆ నాయకుడు పార్టీ సిద్ధాంతాలకు, భావజాలానికి అత్యంత కట్టుబడిన వ్యక్తి అయి ఉంటారని సమాచారం. ఈ ప్రకటనతో.. ఉపరాష్ట్రపతి పదవికి సంబంధించి వివిధ రాజకీయ వర్గాల్లో నెలకొన్న ఊహాగానాలకు తెరపడింది. ముఖ్యంగా జేడీయూ నేత, కేంద్రమంత్రి రామ్‌నాథ్ ఠాకూర్‌ను ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడితో జేపీ నడ్డాతో కేంద్ర మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ భేటీ కావడంతో ఈ ఊహాగానాలు బయటకు వచ్చాయి. అయితే ఇది సాధారణ సమావేశమే అని బీజేపీ వర్గాలు వెల్లడించాయి. వీరి మధ్య జరిగిన సమావేశంలో ఎక్కడ కూడా ఠాకూర్ అభ్యర్థిత్వం గురించి చర్చలు జరగలేవని పేర్కొన్నాయి. తమ సొంత పార్టీలో దీర్ఘ కాలంగా సేవలందిస్తూ.. పార్టీ భావజాలంతో పూర్తి అనుబంధం ఉన్న సీనియర్ నాయకుడికే ఈ అవకాశం లభిస్తుందని స్పష్టం చేశాయి. అలాగే ఇంతకాలం రేసులో ఉన్నట్లు భావించిన బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీష్ కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ వంటి కీలక నాయకులను ఉపరాష్ట్రపతి పదవికి బీజేపీ పరిగణనలోకి తీసుకుంటుందనే ఊహాగానాలు వినిపించాయి. కానీ బీజేపీ తాజా ప్రకటనతో వీటన్నిటికీ బ్రేకులు పడ్డాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఇప్పటికే సన్నాహాలు ప్రారంభిం చింది. ఎలక్టోరల్ కాలేజీ (ఉపరాష్ట్రపతిని ఎన్నుకునే పార్లమెంటు సభ్యుల బృందం) ఏర్పాటు, రిటర్నింగ్ అధికారిని ఖరారు చేసే ప్రక్రియను కమిషన్ చేపట్టింది. ఈ లాంఛనాలను పూర్తి చేసిన తర్వాత ఉపరాష్ట్రపతి ఎన్నికల షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటిస్తామని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. మరి తదుపరి ఉపరాష్ట్రపతిగా ఎవరు బాధ్యతలు చేపడతారో చూడాలి

# భీమునిపాదం దగ్గర పర్యాటకుల సందడి

మహబూబాబాద్,ప్రకృతి ఒడిలో పరవళ్ళు తొక్కుతున్న భీముని జలపాతం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతా నాగారం గ్రామపంచాయతీ కొమ్మలవంచ గ్రామ అటవీ ప్రాంతాలలో భీముని పాదం పై నుండి జలపాతాలు నీరు కక్కుతూ హోయ లోలుకుతున్నాయి. సీతానగరం గ్రామ పంచాయతీ నుండి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ కమనీయ అందాలను చూడడానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలో నుండి కాకుండా ఖమ్మం, జిల్లాలలోని సుదీర్ఘ ప్రాంతాల నుండి అనేకమంది సందర్శకులు కుటుంబ సమేతంగా వచ్చి ఇక్కడ అందాలను చూసి ఆస్వాదిస్తున్నారు. గూడూరు అటవీ శాఖ పరిధిలో ఉన్న ఈ భీముని జలపాతాల అందాలను ఎన్నిసార్లు చూసిన తనవి తీరదు. ఇక్కడికి వచ్చే పర్యటకులు జాలువారే జలపాతాల కింద స్నానాలు చేస్తూ, ఎంత పెద్ద వారైనా చిన్న పిల్లల కేరింతలు కొడుతూ ఆ నీటిలో జలకలాడుతుంటారు. సుమారు 20 అడుగుల ఎత్తు నుండి పోస్తున్న ఈ జలపాతాన్ని చూస్తే ప్రతి ఒక్కరి మనసు మైమరచిపోవాల్సిందే.

భీముని పాదం జలపాతం ప్రత్యేకత

పూర్వం ఈ పరిసర ప్రాంతాలను పరిపాలించే ఒక యాదవ రాజుకు ఇద్దరు భార్యలు ఉండేవారు. ఇద్దరు భార్యలలో మొదటి భార్య బిడ్డను చిన్న భార్య చంపాలని నిర్ణయించుకొని ఇక్కడే ఉన్న అడవిలో ఒక కట్టెల మేడాన్ని నిర్మించి, ఆ కట్టెల మేడలో తల్లి బిడ్డను ఉంచి, ఆ చిన్న భార్య ఆ కట్టెల మేడకు నిప్పు అంటించడంతో ఆ మంటల్లో పడి అరుస్తున్న తల్లి బిడ్డల అరుపులు విన్న, ఇదే అటవీలో వనవాసం చేస్తున్న పాండవులలో ఒకడైన భీముడు ఆ ప్రాంతానికి చేరుకొని ఆ సమయంలో అక్కడ ప్రవహిస్తున్న నీటిలో ఒక అడుగు వేసి ఆ నీటితో ఆ మంటల్లో ఉన్న తల్లి బిడ్డను రక్షించడంతో ఆనాడు వేసిన భీముని పాదమే ఈరోజు భీముని జలపాతంగా మారిపోయింది.

## శ్రావణం హిందువులకు అత్యంత పవిత్రమైన మాసం

**-అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి**

**-అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా శ్రావణమాస ఆరంభోత్సవ వేడుకలు**

కరీంనగర్ ,శ్రావణమాసం అనగానే పండుగ వాతావరణం వ్యాపిస్తుందని,ఈ మాసం అత్యంత పవిత్రమైనదిగా హిందువులు భావిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో శ్రావణమాస ఆరంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి శ్రావణ మహోత్సవ్ కార్యక్రమానికి వి.నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రారంభానికి ముందు ఆయన ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రావణమాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసమని,ఈ మాసంలో అనేక రకాలైన పూజలు నిర్వహిస్తారని ముఖ్యంగా మహిళలు సౌభాగ్యం కోసం అనేక వ్రతాలు ఆచరిస్తారని తెలిపారు. తెలుగు సంవత్సరంలోని ఐదో మాసంగా పరిగణించబడుతున్నటువంటి శ్రావణమాసంలో విశిష్టంగా నాగుల పంచమి, రాఖీ పౌర్ణమి మరియు శ్రీకృష్ణాష్టమి వేడుకలను చాలా శోభయమానంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తారని వారు చెప్పారు. అదేవిధంగా మహిళలు ప్రతి శుక్రవారం రోజున గౌరీ మాత వ్రతాన్ని ఆచరించడం వలన కుటుంబానికి అష్టైశ్వర్య కలుగుతాయని ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అభిప్రాయపడ్డారు.

విజయ సారథి

శనివారం 26-07-2025

# వివాహేతర సంబంధాల్లో కంచి టాప్

చెన్నై, జూలై 25, దేశంలో వివాహేతర సంబంధాల గురించి.. డేటింగ్ ప్లాట్‌ఫామ్ 'యాష్లే మాడిసన్' ఒక సర్వే నిర్వహించింది. 2025 జూన్ నాటికి సేకరించిన వివరాలతో ఒక నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికలో చెప్పిన విషయాలు ఇప్పుడు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

ఏంటీ యాష్లే మాడిసన్?యాష్లే మాడిసన్ అనేది ఒక ప్రపంచవ్యాప్త డేటింగ్ ప్లాట్‌ఫామ్ యాప్. ఈ యాప్‌లో సైన్ అప్‌ల ఆధారంగా.. అది ఈ ఏడాది జూన్ వరకు ఒక నివేదికను తయారు చేసి.. తాజాగా విడుదల చేసింది. ఈ యాప్ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. దేశంలోని కొన్ని మెట్రో నగరాలు ఈ యాప్ వినియోగంలో వెనుకబడిపోతున్నప్పటికీ.. చిన్న నగరాలు, పట్టణాల్లో బాగా ఉపయోగిస్తున్నారని తెలుస్తోంది.తమిళనాడులోని కాంచీపురం (కంచి).. వివాహేతర సంబంధాల విషయంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం గమనార్హం. ఢిల్లీ, ముంబై లాంటి ప్రధాన నగరాలనూ పక్కనపెట్టి.. కాంచీపురం మొదటి స్థానంలో నిలవడం ఆశ్చర్యపరుస్తోంది. 2024లో వివాహేతర సంబంధాల్లో కాంచీపురం దేశవ్యాప్తంగా 17వ స్థానంలో ఉండగా.. ఇప్పుడు తొలి స్థానానికి చేరుకుంది. అయితే, కాంచీపురంలో ఆకస్మికంగా వివాహేతర సంబంధాలు పెరగడానికి గల కారణాలు ఏంటనేది దానిపై మాత్రం యాష్లే మాడిసన్ వివరణ ఇవ్వలేదు.ఇప్పటివరకు దేశంలోని ప్రధాన నగరాల్లో మాత్రమే ఈ వివాహేతర సంబంధాలు అధికంగా ఉండగా.. ఇప్పుడు టైర్-2, టైర్-3 లాంటి పట్టణాల్లో కూడా ఈ విశృంఖల ధోరణి పెరిగిపోవడం పట్ల సంప్రదాయవాదులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

టాప్-20లో ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతాలే అధికం

ఇక ఈ యాష్లే మాడిసన్ రిపోర్ట్ ప్రకారం వివాహేతర సంబంధాల విషయంలో భారత్‌లోని టాప్-20 జిల్లాల లిస్ట్‌లో కాంచీపురం తర్వాత సెంట్రల్ ఢిల్లీ రెండో స్థానంలో నిలిచింది. ఇక ఈ టాప్-20లో 9 జిల్లాలు.. ఢిల్లీ, దాని ఎన్సీఆర్ ప్రాంతం (నేషనల్ క్యాపిటల్ రీజియన్) ఉండటం గమనార్హం. ఈ 9లో ఆరు జిల్లాలు ఢిల్లీలోనివే కావడం మరింత ఆందోళనకు గురి చేస్తోంది. సెంట్రల్ ఢిల్లీ, సౌత్ వెస్ట్ ఢిల్లీ, ఈస్ట్ ఢిల్లీ, సౌత్ ఢిల్లీ, వెస్ట్ ఢిల్లీ, నార్త్ వెస్ట్ ఢిల్లీలతోపాటు.. ఎన్సీఆర్ ప్రాంతంలోని గురుగావ్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్ (నోయిడా) ఉన్నాయి.

టాప్-20లో ముంబై లేకపోవడానికి కారణం

టాప్-20లో ముంబై లేకపోవడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. 2024లో ముంబై రెండో స్థానంలో ఉండగా.. ఈసారి టాప్-20 నుంచి వెళ్లిపోయింది. చిన్న నగరాల్లో ఈ యాప్ వినియోగించేవారి సంఖ్య పెరగడం.. కేవలం యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడమే కాకుండా.. దాన్ని ఎంతవరకు వినియోగిస్తున్నారు అనేదాన్ని ఉపయోగించుకుని ర్యాంకులు ఇవ్వడం కారణంగా ముంబై ఈ జాబితాలో లేదని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జైపూర్, రాయగఢ్, కామరూప్, చండీగఢ్ వంటి టైర్-2, టైర్-3 నగరాలు ఈ లిస్ట్‌లో ఉన్నాయి.వివాహేతర సంబంధాలపై ప్రస్తుతం విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. అయితే, ఇలాంటివి పెరగడానికి చాలా కారణాలు ఉన్నాయి. వివిధ కేసుల్లో.. దేశంలోని సుప్రీంకోర్టు, చాలా హైకోర్టులు ఇచ్చిన తీర్పులు కూడా వివాహేతర సంబంధాలకు కారణం అవుతున్నట్లు అర్థం అవుతోంది. గత కొన్నేళ్లల్లో ఈ వివాహేతర సంబంధాలకు సంబంధించిన చట్టాలు కూడా చాలా మారాయి. అంతేకాకుండా స్త్రీ, పురుష సమానత్వం.. సమాజంలో స్వేచ్ఛగా జీవించాలని భార్యాభర్తలు భావించడం, చట్టంలో వచ్చిన మార్పులు సహా అనేక కారణాల వల్ల దేశంలో వివాహేతర సంబంధాలు పెరుగుతున్నాయని విశ్లేషకులు చెబుతున్న మాట.2018లో సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయం దేశచరిత్రలోనే సంచలనంగా మారింది. ఓ కేసు విచారణ సందర్భంగా భారత శిక్షాస్మృతి (ఇండియన్ పీనల్ కోడ్ - ఐపీసీ)లోని సెక్షన్ 497ను కొట్టివేసింది. ఈ సెక్షన్ ప్రకారం.. గతంలో వివాహేతర సంబంధం చట్ట ప్రకారం నేరంగా పరిగణించేవారు. అయితే, ఈ చట్టం కాలం చెల్లిందని, ఇది అన్యాయమని పేర్కొన్న సుప్రీంకోర్టు.. దాన్ని రద్దు చేసింది. ముఖ్యంగా ఇది మహిళలను ఆస్తిగా పరిగణించింది. నాటి నుంచి, వివాహేతర సంబంధం ఇకపై నేరం కాదు, కానీ అది ఇప్పటికీ విడాకులకు ఒక కారణంగా ఉండవచ్చు.ఒక పురుషుడు.. మరొకరి భార్యతో, ఆమె భర్త అనుమతి లేకుండా.. లైంగిక సంబంధం పెట్టుకుంటే దాన్ని నేరంగా పరిగణించేవారు. ఈ నేరానికి గరిష్టంగా 5 ఏళ్ల జైలుశిక్ష లేదా జరిమానా.. లేదా రెండింటినీ విధించేవారు. ఈ నేరంలో మహిళ ప్రమేయం ఉన్నా.. ఆమెను నిర్దోషిగా విడుదల చేసేవారు. దీంతో ఈ సెక్షన్ పూర్తిగా పురుషుడిపైనే నేరాన్ని మోపింది. ఒక భర్త మరొకరి భార్యతో సంబంధం పెట్టుకుంటే నేరం.. కానీ పెళ్లైన వ్యక్తితో యువతి సంబంధం పెట్టుకుంటే నేరం కాదు. అలాగే.. ఒక భార్య తన భర్త అనుమతితో ఇంకొకరితో సంబంధం పెట్టుకుంటే నేరం కాదు.2018లో జోసెఫ్ షైన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో జోసెఫ్ షైన్ అనే ప్రవాస కేరళీయుడు ఈ సెక్షన్ రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. నాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసును విచారించి సెక్షన్‌ను తొలగిస్తూ.. ఏకగ్రీవ తీర్పును వెలువరించింది.వివాహేతర సంబంధం పెట్టుకోవడం నేరం కాకపోయినప్పటికీ.. హిందూ వివాహ చట్టం 1955.. ప్రత్యేక వివాహ చట్టం 1954.. భారత విడాకుల చట్టం 1869 (క్రైస్తవులకు) వంటి చట్టాల ప్రకారం.. విడాకులు తీసుకునేందుకు ఇది ఒక కారణంగా మాత్రం పరిగణించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ముస్లిం చట్టం ప్రకారం కూడా ఇది తలాఖ్ (విడాకులు) పొందేందుకు ఒక కారణంగా తీసుకుంటారు.వివాహేతర సంబంధాలు పెరగడానికి కారణాలు

భార్యాభర్తల మధ్య అవగాహన, సత్సంబంధాలు లేకపోవడం.

దంపతుల్లో ఒకరిపై మరొకరికి ప్రేమ, నమ్మకం, అవగాహన లేకపోవడం వల్ల ఇతరుల వైపు ఆకర్షితులవుతారు.

# తెల్లవారక ముందే మద్యం అమ్మకాలు

మహబూబ్ నగర్, జూలై 25, జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో తెల్లవారక ముందే జోరుగా మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. జిల్లా ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి కూత వేటు దూరంలో మద్యం అమ్మకాలు సాగిస్తున్న ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించడం లేదు. ఈ ఉదాసీనతకు ఎక్సైజ్ శాఖ అధికారులకు మాముళ్లు అందుతున్నాయనని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బహిరంగానే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు సాగిస్తూ, సమయ వేళలు పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్, కొత్తబస్టాండ్, మేలచెర్వు చౌరస్తా, జమ్మిచేడు , రాఘవేంద్ర కాలనీలో మొత్తం జిల్లా కేంద్రంలో 8 వైన్ షాపులున్నాయి. నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10గంటల వరకు మద్యం విక్రయాలు చేపట్టాలి. కాని కొత్తబస్టాండ్, ఓల్డ్ వెజిటేబుల్



మార్కెట్, మేలచెర్వు వైన్ షాపుల పక్కన ఉన్న ఫర్మిట్‌రూమ్ ల్లో నిర్వాహకుల కన్ను సన్నలో మందుబాబులకు తెల్లవారుజాము నుంచే మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. అంతే కాకుండా అన్ని మండల కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలకు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇలా పర్మిట్ రూమ్ ల చాటున నిర్వాహకులు బహిరంగానే మద్యం విక్రయాలు పాల్పడుతున్నా ఎక్సైజ్ అధికారులు ఎవరూ అటు వైపు తనిఖీలు చేసిన పాపాన పోలేదన్నా విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాలలో సైతం. పచ్చని పల్లెలలో సైతం కొందరు విచ్చలవిడిగా బెల్టు షాపులను నిర్వహిస్తూ యథేచ్ఛగా మద్యం అమ్మకాలను చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. 90, క్వార్టర్, హాఫ్,ఫుల్ కు పరిమాణాన్ని బట్టి అదనంగా వసూలు చేస్తూ కొందరు దళారులు సొమ్ము చేసుకుంటున్న ఎక్సైజ్ శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. గ్రామాల ప్రధాన రోడ్ల పక్కనే తాగుతూ ఉండడంతో పొలం పనులకు, ఇతర గ్రామాలకు రాకపోకలు చేసే మహిళలు, మద్యం సేవించని వారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మద్యం సేవిస్తున్నారని దీంతో మా కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నం కావడంతో పాటు వారి ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షాపుల ముందు అపరిశుభ్రత. జిల్లా కేంద్రంలోని పాత కూరగాయల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద మందుబాబుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని సమీపంలోని షాపు ఓనర్లు వాపోతున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా షాపుల ముందు బహిరంగానే మద్యం సేవించడంతో ఖాళీ సీసాలు , గ్లాసులు, కాల్చేసిన సిగరెట్ లు దర్శనమిస్తున్నాయి. షాపుల ముందు మూత్ర విసర్జన చేసి పరిసరాలు దుర్గంధం వెదజల్లేలా చేస్తున్నారని, మద్యం షాపు నిర్వాహకులు మొరపెట్టుకున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు. షాపుల ముందు రొచ్చు ఉండటంతో వినియోగదారులు నిత్యావసర సరుకులు కొనుగోలు చేయడానికి ముందుకు రావడంలేదని, రొచ్చులో వ్యాపారం ఎలా సాగించాలని వ్యాపారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామ పంచాయితీల్లో పోటీకి కండిషన్స్...

నల్గొండ, జూలై 25, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని ఆసక్తి ఉన్నా.. ఇద్దరికంటే ఎక్కువగా పిల్లలు ఉండటంతో నైరాశ్యానికి గురవుతున్నారు. వారికి 1995 లో చేసిన పంచాయతీరాజ్ చట్టం గొడ్డలిపెట్టుగా మారింది. దానిని సవరించాలని గతంలో గత ప్రభుత్వాలకు విజ్ఞప్తులు వచ్చినప్పటికీ చొరవ తీసుకోలేదు. దీంతో పంచాయతీ ఎన్నికలు జరిగినప్పుడల్లా గెలిచినవారిపై ఓడినవారు కోర్టులకు వెళ్లడం పరిపాటిగా మారింది. అయితే ప్రజాప్రభుత్వంపై ఆశావాహులు ఆశలు పెట్టుకున్నారు. మార్పులు చేసి తమకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని భావిస్తున్నారు. కోర్టుకు వెళ్తున్న ఘటనలు జనాభా నియంత్రణలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1995 మే 30న పంచాయతీరాజ్ చట్టంలోని 21వ పేజీలో 3వ అంశంగా చేర్చారు. దీంతో ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలు కలిగినవారికి స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని రద్దు చేశారు. అనర్హులుగా పేర్కొన్నారు. దీంతో చాలా మంది స్థానిక సంస్థల్లో పోటీ చేయాలనే ఆసక్తి ఉన్నప్పటికీ వెనుకంజ వేస్తున్నారు. ఎవరైనా పోటీ చేసి విజేతలుగా నిలిచినా ఓటమిపాలైన వారు కోర్టుకు వెళ్తున్న ఘటనలు ఉన్నాయి. అవికూడా ప్రతిసారి ఎన్నికల సమయంలో నిత్యకృత్యమయ్యాయి. కోర్టులు కొన్ని సార్లు తీర్పును త్వరగా వెలువరిస్తే మళ్లీ వారు పై కోర్టులకు వెళ్తున్న సందర్భాలు ఉన్నాయి. వీటన్నింటికి చెక్ పెట్టాలంటే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్ట సవరణను అసెంబ్లీ సమావేశాల్లో చేయడమేనని పలువురు పేర్కొంటున్నారు. అదే చట్టం చేసి 30 ఏళ్లుగడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు సవరణ చేయలేదు. ప్రత్యేక తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ కు 1995 పంచాయతీరాజ్ చట్ట సవరణ చేయాలని విజ్ఞప్తులు వచ్చాయి. ఈ చట్టంతో పంచాయతీల్లో, మున్సిపాలిటీల్లోనూ ఇద్దరుకంటే ఎక్కువ పిల్లలు ఉంటే అనర్హులు అని పేర్కొన్నారు. అయితే 2019లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీ చట్ట సవరణ చేసి ఇద్దరు పిల్లలు అనే నిబంధనలు సడలించింది. దీంతో పోటీచేసేవారికి ఊరట లభించింది. కానీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేవారికి నిబంధనలు సడలించలేదు. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు. మరోవైపు 1995 చట్టం చేసిన చంద్రబాబునాయుడుఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత సవరణ చేశారు. పోటీచేసేందుకు అవకాశం కల్పించారు. అదే డిమాండ్ తెలంగాణలో ఉన్నప్పటికీ గత ప్రభుత్వం చేయలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి సైతం ఈ అంశాన్ని పలు సందర్భాల్లో తీసుకొచ్చినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో సైతం ఇద్దరు పిల్లలకంటే ఎక్కువ ఉన్నా స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పలువురు అభిప్రాయపడుతున్నారు. వారికో న్యాయం వీరికో న్యాయమా ఎంపీలు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసేవారికి, నామినేటెడ్ పోస్టులకు ఎంపిక చేసే నేతలకు 1995చట్టంతో సంబంధం ఉండదు. వారికి ఎంతమంది పిల్లలు ఉన్నా అవకాశం కల్పిస్తారు. చట్టాలు సైతం చేస్తారు. కానీ గ్రామస్థాయిలో పోటీచేసే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అవకాశం కల్పించక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వారికి ఒకన్యాయం, కిందిస్థాయి వారికి మరోన్యాయమా అనేది సర్వత్రా చర్చజరుగుతుంది. ఈ సమావేశంలో 1995 పంచాయతీరాజ్ చట్టంకు సవరణలు చేసేలా నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే అంశాన్ని చర్చిస్తారా? లేకుంటే గత ప్రభుత్వాలు అనుసరించిన విధానాలనే అవలంభిస్తారా? చంద్రబాబు చేసిన 1995 చట్టంనే కొనసాగిస్తారా? అనేది చూడాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సవరణ చేస్తే బాగుంటుందని పలువురు విజ్ఞప్తులు చేస్తున్నారు. కేబినెట్ పైనే స్థానిక ఎన్నికల్లో పోటీచేసేందుకు సుముఖంగా ఉన్న ఆశావాహులు ఆశలు పెట్టుకున్నారు

# పాపం..మధుయాష్కీ...

నిజామాబాద్, జూలై 25, కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత మధుయాష్కి గౌడ్ కు ఇక ఈ మూడేళ్ల కాలంలో ఎటువంటి పదవులు దక్కే అవకాశాలు లేవు. ఆయన మొన్నటి ఎన్నికల్లో ఎల్బీనగర్ నుంచి పోటీ చేసి ఓటమి పాలయిన నేపథ్యంలో ఆయనకు అన్ని దారులు మూసుకుపోయాయి. కాంగ్రెస్ హైకమాండ్ కూడా గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయిన వారికి ఎలాంటి పదవులు ఇవ్వరాదని నిర్ణయించడంతో పదవులకు మధు యాష్కి గౌడ్ పదవులకు దూరంగా ఉండాల్సి వస్తుంది. ఆయన పెద్దగా యాక్టివ్ గా పార్టీలో లేకపోవడానికి కూడా కారణమదే. రాహుల్ గాంధీ టీంలో చురుకైన మెంబర్ గా ఒకనాడు వెలుగు వెలిగిన మధుయాష్కి గౌడ్ కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం పదవులు లేకుండా ఉండిపోవాల్సి వచ్చింది. నిజానికి ఇది మధుయాష్కీ గౌడ్ చేసుకున్న స్వయం కృతాపరాధమే. ఆయన నిజామాబాద్ జిల్లాను వదిలి రావడమే చేసిన అతి పెద్ద తప్పు. అక్కడి నుంచి ఎల్.బి.నగర్ కు రావడంతో అక్కడి ప్రజలు ఆదరించలేదు. నిజామాబాద్ పార్లమెంటు సభ్యులుగా పోటీ చేయకపోవడం వరకూ కరెక్టే అయినా ఆ జిల్లాలో ఏదో ఒక అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి ఉంటే కొంత అనుకూల ఫలితం వచ్చేదని అంటున్నారు. కానీ కాంగ్రెస్ హైకమాండ్ కోరిన వెంటనే నిజామాబాద్ ను వదిలి ఎల్.బి.నగర్ కు రావడం, హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ కు పెద్దగా ఓటు బ్యాంకు లేకపోవడంతో ఓటమి తప్పలేదు. దీంతో మరో ఐదేళ్ల పాటు పదవి కోసం వెయిట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.మధుయాష్కి గౌడ్ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొంటూనే కాంగ్రెస్ అధిష్ఠానాన్ని తెలంగాణ ఏర్పాటు కోసం ఒప్పించేందుకు తనవంతు ప్రయత్నం చేశారు. 2009 నుంచి 2014 వరకు ఆయన ఇంచుమించు రాష్ట్ర మీడియాలో వార్తల్లో నిలిచిన వ్యక్తి. అయితే, 2014 ఎన్నికలతో ఆయన రాజకీయ ప్రయాణం మారింది. తెలంగాణ కోసం పోరాడిన ఇమేజ్ ఉన్న మధు యాష్కి ఆ ఎన్నికల్లోనూ గెలిచి కచ్చితంగా హ్యాట్రిక్ కొడతారని అంతా భావించినా, సీన్ రివర్స్ అయ్యింది. టీఆర్ఎస్ తరపున స్వయంగా పార్టీ అధినేత కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవితనే పోటీ చేయడంతో మధు యాష్కికి ఓటమి తప్పలేదు. సుమారు లక్షా యాభై వేల ఓట్ల తేడాతో కవిత చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. దీంతో ఆయన అప్పటి నుంచి జిల్లా, రాష్ట్ర రాజకీయాల్లో సైలెంట్



గా మారిపోయారు. నియోజకవర్గానికి కూడా ఎప్పుడో అన్నట్లుగా తప్పితే పర్యటించింది లేదు. సాధారణ కుటుంబం నుంచి వచ్చినా ఢిల్లీ యూనివర్సిటీలో లా చదవడం, అమెరికాలో లా ఫర్మ్ నిర్వహించిన ఆయన టాలెంట్ ను కాంగ్రెస్ అధిష్ఠానం గుర్తించింది. కానీ మధుయాష్కి గౌడ్ ఓడిన తర్వాత జిల్లాను పట్టించుకోకుండా విదేశాలకు, ఢిల్లీకే పరిమితం కావడంతో ఆయన రాజకీయ జీవితంలో ఎదుగు బొదుగూ లేకుండా పోయింది. తనతో పాటు పార్లమెంటు సభ్యులుగా ఉన్న వారు నేడు రాష్ట్ర మంత్రులుగా ఉంటే మధు యాష్కి గౌడ్ మాత్రం సాధారణ కాంగ్రెస్ నేతగానే మిగిలిపోవాల్సి వచ్చింది. అది ఆయన చేసుకున్నదే. అందుకే రాజకీయాల్లోనూ చేసుకున్నవారికి చేసుకున్నంత అనే సామెత వర్తిస్తుంది.

# వరంగల్ లో పంద్రాగస్టు

వరంగల్, జూలై 25, తెలంగాణ ప్రభుత్వం వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. వరంగల్‌లో ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ స్కూల్‌ను ప్రారంభించనున్నారు. ఈ మేరకు క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఆమోదం తెలిపారు. ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా పాఠశాల ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. వరంగల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉంది. .తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. వరంగల్‌ని తెలంగాణకు రెండో రాజధానిగా మార్చాలని భావిస్తోన్న రేవంత్ సర్కార్.. ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తుంది. దీనిలో భాగంగా వరంగల్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసేందుకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసేందుకు ముందుకు వచ్చింది. ఇప్పటికే జిల్లాలో మామునూరు ఎయిర్‌పోర్ట్, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ వంటి పథకాల కోసం రూ.6 వేల కోట్ల నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఓరుగల్లుకు ప్రత్యేక బహుమానం ఇచ్చేందుకు సర్కార్ రెడీ అవుతోంది. పంద్రాగస్టు సందర్భంగా ఓరుగల్లుకి ప్రభుత్వం ప్రత్యేక గిఫ్ట్ ఇవ్వనుంది. అది ఏంటంటే.. ఈ ఏడాది ఆగస్టు 15న వరంగల్లో స్పోర్ట్స్ స్కూల్ ను ప్రారంభించనున్నారు. ఈమేరకు తెలంగాణ స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్‌రంజన్.. వరంగల్‌లో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి ఆమోదం తెలిపారు. ఓరుగల్లులో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి తాత్కాలిక బిల్డింగ్‌ను కేటాయించడమే కాక.. అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందంటూ.. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజులు జయేశ్‌రంజన్‌కు విన్నవించారు. వారి ప్రతిపాదనకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎమ్మెల్యేలు బుధవారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలోని ఆఫీస్‌లో కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కడియం, నాయిని రాజేందర్‌లు.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటుపై జయేశ్‌రంజన్‌తో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇందుకోసం రేవంత్ సర్కార్.. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల వద్ద ఎన్‌హెచ్-163ని ఆనుకుని 20 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇచ్చేందుకు హామీ ఇచ్చిందని చెప్పుకొచ్చారు. స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్యేల విన్నపంపై స్పందించిన స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్ ఆగస్టు 15న స్పోర్ట్స్ స్కూల్‌ను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# అధికారులకు కోర్టు టెన్షన్

హైదరాబాద్, జూలై 25, రిజర్వేషన్ల సీలింగ్‌ను ఎత్తివేసేందుకు ప్రభుత్వం గవర్నర్‌కు పంపిన ఆర్డినెన్స్ ఇంకా పెండింగ్‌లోనే ఉన్నది. ఆర్డినెన్స్‌ను పూర్తి స్థాయిలో పరిశీలించిన గవర్నర్, లీగల్ ఒపీనియన్‌కు పంపించినట్లు సమాచారం. దీంతో ఆ ఆర్డినెన్స్‌కు గ్రీన్ సిగ్నల్ కోసం ఉన్నతాధికారులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఆ సీలింగ్ తొలగిస్తేనే, రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతున్న నేపథ్యంలో, ఉన్నతాధికారులు తర్జన భర్జన పడుతున్నారు. హైకోర్టు విధించిన గడువు దగ్గర పడుతుండడంతో ఆఫీసర్లు టెన్షన్ పడుతున్నారు. ఒక వైపు సీఎం, సీఎస్‌లు ఫాలో అప్ చేస్తున్నా, ఆలస్యమైతే కోర్టు నుంచి తమకు సమస్యలు ఉంటాయనే భయం అధికారుల్లో ఉన్నది. కంటెంప్ట్ ఆఫ్? కోర్టు కిందకు వస్తుందని సంబంధిత అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఆ ఆర్డినెన్స్‌లో ఎలాంటి చిక్కులు లేకుండా విత్ లీగల్ ఒపీనియన్లతో తయారు చేసి, గవర్నర్‌కు పంపించామని, అయినప్పటికీ ఆలస్యంపై సెక్రటేరియట్‌లోని ఉన్నతాధికారుల్లో టెన్షన్ మొదలైంది. కోర్టు విధించిన సమయం జూలై 25 వరకే ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో గవర్నర్ వద్ద ఆర్డినెన్స్ క్లియర్ చేపించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అంతా ఫోకస్ పెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఏకంగా ఢిల్లీ నుంచి ఫాలో అప్ చేస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 30 రోజుల్లో పూర్తి చేయాలని జూన్ 24న హైకోర్టు ప్రభుత్వానికి సూచించింది. 90 రోజుల్లో (సెప్టెంబర్ నెలాఖరులోగా) స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలని కోర్టు ఆదేశించింది. దీంతో ప్రభుత్వం హడావుడిగా ఆ ప్రాసెస్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నది. కనీసం జూలై చివరి వరకైనా ఆర్డినెన్స్ ఆమోదం పొందేలా ప్రయత్నాలు చేస్తున్నారు. క్యాప్ తొలగిస్తేనే రిజర్వేషన్లు సాధ్యం? పంచాయతీ రాజ్ యాక్ట్ 2018?29 ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని సీలింగ్ ఉన్నది. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఈ సీలింగ్ విధించామని గత ప్రభుత్వం స్పష్టం చేసింది. కానీ, పరిస్థితులను అనుగుణంగా రిజర్వేషన్లు మార్చుకోవచ్చున్న క్లాజ్ కూడా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. దీని ఆధారంగానే సుప్రీం కోర్టు చెప్పిన తర్వాత కూడా రెండు మూడు రాష్?ట్రాలు ఈ సీలింగ్‌ను తొలగించినట్లు చేసినట్లు ఓ అధికారి తెలిపారు. ఇప్పుడు తెలంగాణలోనూ పంచాయతీ రాజ్ చట్టంలోని రిజర్వేషన్ల సీలింగ్‌ను తొలగిస్తేనే, 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం సాధ్యమవుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ మేరకే గవర్నర్‌కు ఆర్డినెన్స్ పంపారు. అది క్లియర్ కాగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రత్యేక జీవో ఇవ్వనున్నది. ఆ జీవో కేవలం లోకల్ బాడీ రిజర్వేషన్లపై మాత్రమే ప్రస్తావిస్తుంది. విద్యా, ఉద్యోగాల్లో మాత్రం తప్పనిసరిగా రాష్?ట్రపతి వద్ద ఉన్న బిల్లు క్లియర్ కావాల్సిందేనని ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. తర్వాత ఏంటి? తెలంగాణ అసెంబ్లీ తీర్మానం 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నది. అయితే, ఇది క్లియర్ అయ్యే ఛాన్స్ చాలా తక్కువేనని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. రాజకీయ మైలేజ్ కోణంలో అప్రూవల్ ఇవ్వకపోవచ్చనే చర్చ జరుగుతున్నది. అయితే, దీనిపై పార్లమెంట్, రాజ్యసభలో ఫైట్ చేసేందుకు కాంగ్రెస్ ఎంపీలు సిద్ధమయ్యారు. అంతేగాక వివిధ రాష్ట్రాల నుంచి పార్లమెంట్, రాజ్యసభలో ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రతిపక్ష పార్టీల ఎంపీల మద్ధతునూ కూడగడుతున్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. కేంద్ర ప్రకటించిన జనగణనకు తెలంగాణ డేటా మోడల్‌గా పనిచేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం వివరిస్తుంది. కానీ, కేంద్రం ఎలా స్పందిస్తుందనే దానికి ఉత్కంఠగా మారింది. అయితే, కేంద్ర 42 శాతం బిల్లుపై లైట్ తీసుకుంటే, ఢిల్లీలో పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి క్లియర్‌గా చెప్పారు. గతంలో నల్లచట్టాలను తెచ్చినప్పుడు కూడా బీజేపీ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించిందని, ప్రతిపక్షాలు తెచ్చిన ప్రెజర్‌తో వాటిని రద్దు చేసుకున్నట్లు వివరించారు. ఇప్పుడు కూడా తమకు ప్రత్యేక స్ట్రాటజీ ఉన్నదని, తప్పనిసరిగా 42 శాతం రిజర్వేషన్‌ను ఒప్పిస్తామని సీఎం ధీమాతో ఉన్నారు

# తాడేపల్లి ప్యాలెస్ కు జగన్ దూరం



అమరావతి, జూలై 25, వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ కు రాలేదా? బెంగళూరు కే పరిమితం అయ్యారా? ఈ ప్రచారంలో నిజం ఎంత? ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా బెంగళూరుకి పరిమితం అవుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. అయితే వారంలో మూడు రోజులపాటు తాడేపల్లి లో ఉంటూ.. మరో నాలుగు రోజులు మాత్రం బెంగళూరులో ఎక్కువగా గడుపుతున్నారు. అయితే మద్యం కుంభకోణం నేపథ్యంలో ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి జాడలేదు. ఈవారం తాడేపల్లి ప్యాలెస్ కు ముఖం చాటేసినట్లు ప్రచారం నడుస్తోంది. అందుకు తగ్గట్టుగా తాడేపల్లిలో ఎటువంటి సందడి కూడా లేదు. మద్యం కుంభకోణం కేసులు జగన్ అరెస్ట్ అవుతారన్న ప్రచారం నేపథ్యంలో ఆయన బెంగళూరుకే పరిమితం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఐదేళ్లపాటు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి వ్యవహరించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఆయన తాడేపల్లిలో భారీ ప్యాలెస్ నిర్మించుకున్నారు. అయితే సీఎంగా ఉన్నప్పుడు అదే ప్యాలెస్ ను కార్యాలయంగా మార్చుకున్నారు. పైగా ఆ ప్యాలెస్ నుంచి బయటకు వచ్చింది తక్కువ. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో సరిగ్గా ఎన్నికలకు ఏడాదిన్నర ముందు జిల్లాల పర్యటనకు సిద్ధపడ్డారు. సంక్షేమ పథకాలను ప్రారంభించే సమయంలో తాడేపల్లి పాలెస్ నుంచి బయటకు వచ్చేవారు. అయితే అలా వచ్చే క్రమంలో ఆకాశమార్గంలో ఎక్కువగా ప్రయాణించే వారన్న విమర్శ ఉంది. దానిని పక్కన పెడితే అధికారం కోల్పోయాక జగన్మోహన్ రెడ్డి తీరులో స్పష్టమైన మార్పు కనిపించింది. అప్పటివరకు తాడేపల్లిలో ఎక్కువగా గడిపే జగన్మోహన్ రెడ్డి బెంగళూరు వెళ్లడం ప్రారంభించారు. బెంగళూరులో సువిశాలమైన యలహంక ప్యాలెస్ ఆయనకు ఉంది. అక్కడే నిత్యం సమీక్షలు, సమావేశాలు జరుపుకుంటారు జగన్మోహన్ రెడ్డి.ఎన్నికల ఫలితాల తరువాత.. ప్రతి మంగళవారం సాయంత్రం తాడేపల్లికివచ్చేవారు. మూడు రోజులపాటు ఆ ప్యాలెస్ లో ఉండి తిరిగి బెంగళూరు వెళ్ళిపోయేవారు. గత కొద్ది నెలలుగా ఇదే జరుగుతోంది. కానీ ఈ వారం తాడేపల్లి పాలస్ వైపు జగన్ చూడలేదు. అసలు బెంగళూరు నుంచి బయటకు అడుగుపెట్టలేదు. వాస్తవానికి బెంగళూరులో ఉన్న యెలహంక ప్యాలెస్ ఆస్తి ఒప్పందంలో భాగంగా షర్మిల కు కేటాయించినట్లు అప్పట్లో ప్రచారం నడిచింది. అయితే ప్రస్తుతం షర్మిల హైదరాబాదులోని లోటాస్ పాండ్ లో ఉంటున్నారు. దీంతో హైదరాబాద్ వైపు జగన్మోహన్ రెడ్డి అసలు చూడడం లేదు. అందుకే ఎక్కువగా ఇప్పుడు బెంగళూరులో గడుపుతున్నారు. తాడేపల్లి వచ్చి రివ్యూలు జరుపుతున్నారు. పార్టీ కీలక నేతలంతా అక్కడే జగన్మోహన్ రెడ్డిని కలుస్తున్నారు. అయితే వారంలో విధిగా మూడు రోజులపాటు తాడేపల్లి ప్యాలెస్ లో ఉంటూ పార్టీ శ్రేణులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసేవారు. కానీ ఈ వారం ఇక్కడికి రాకపోవడం మాత్రం చర్చకు దారితీస్తోంది.మద్యం కుంభకోణం కేసు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. దాదాపు ఈ కేసు తుది దశకు వచ్చింది. రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి అరెస్ట్ తో పతాక స్థాయికి చేరింది. తరువాత అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం నడుస్తోంది. అందుకే ఢిల్లీ స్థాయి లాబీయింగ్ చేసేందుకు ఆయన బెంగుళూరులో ఉండిపోయారన్న ప్రచారం అయితే మాత్రం జోరుగా నడుస్తోంది. ఢిల్లీ నుంచి మాత్రం సరైన సహకారం లేకుంటే మాత్రం ఆయన తాడేపల్లికి వచ్చి మద్యం కుంభకోణం పై ప్రెస్ మీట్ పెట్టే అవకాశం ఉంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# నగరం పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి...

**జిల్లా కలెక్టర్ మరియు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కోయ శ్రీ హర్ష**

**ప్రతి డివిజన్ లో వారానికి రెండుసార్లు ఫాగింగ్ చేయాలి.**

**రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్.**

గోదావరిఖని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ మరియు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు రామగుండం కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు.నగర కార్పొరేషన్ పురపాలక కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ వసూళ్ల పై కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. అనంతరం శివాజీ నగర్ మార్కెట్ ఏరియా, కళ్యాణ్ నగర్ విద్యుత్ లైన్ పనులు, ఊర్వసి టాకీస్, సిరి ఫంక్షన్ హాల్ సమీపంలోని అడ్డగుంటపల్లి లో నిర్మాణం అవుతున్న డ్రైయిన్ డి సిల్టింగ్, మార్కండేయ కాలనీ, శాలపల్లి రోడ్డు ప్రాంతాలలో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు రామగుండం కార్పొరేషన్ ప్రత్యేక అధికారి కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నగరంలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు కృషి చేయాలని ఆదేశించారు. మురుగు కాల్వల డీసిల్టింగ్ రెగ్యులర్ గా చేయాలని అన్నారు . ప్రతి డివిజన్ పరిధిలో వారానికి రెండు సార్లు ఫాగింగ్ చేయాలని, అవసరమైన ఫాగ్గింగ్ యంత్రాలను అదనంగా కొనుగోలు చేయాలని,దోమల నివారణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. శివాజీ నగర్ మార్కెట్ ఏరియా పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని, బయట ఎక్కడ వ్యాపారాలు అమ్మకుండా మార్కెట్ లో మాత్రమే అమ్మేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఊర్వసి టాకీస్ సమీపంలోని డ్రైయిన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అడ్డగుంట పల్లి సిరి ఫంక్షన్ హాల్ వద్ద డ్రైయిన్ డి సిల్టింగ్ పనులు పరిశీలించి వాన కాలంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కళ్యాణ్ నగర్ లో విద్యుత్ పనుల తరలింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మార్కండేయ కాలనీ రోడ్డు వద్ద ఎక్కడ గుంతలు లేకుండా చూడాలని అన్నారు. శాలపల్లి రోడ్డు వద్ద 2 కోట్లతో నిర్మాణం అవుతున్న సిసి రోడ్లు పనులు నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహాన్ని పరిశీలించి వసతి గృహం లో ఉన్న వసతుల ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థులకు ఆధునిక బోధన మరియు నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# పార్టీ నిర్మాణంపై పవన్ దృష్టి



విజయవాడ, జూలై 25 జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే నెల నుంచి పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టనున్నారు. పదవులపైన కూడా క్లారిటీ ఇచ్చే అవకాశముంది. పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవుల విషయంలోనూ జనసేనాని కొంత కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం. ఇన్నాళ్లూ సినిమా షూటింగ్ లలో బిజీగా ఉన్న పవన్ కల్యాణ్ ఇక పార్టీకి 2014 నాటి హైప్ తెచ్చే ప్రయత్నంలో ఉన్నారట. ఇందుకోసం అనేక నియోజకవర్గాలలో సర్వేలు కూడా చేయిస్తున్నారు. తమకు పట్టున్న జిల్లాల్లో కొంత పార్టీని మరింత బలోపేతం చేసిన తర్వాత మిగిలిన నియోజకవర్గాలకు పార్టీని విస్తరించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. పవన్ కల్యాణ్ తన ఇమేజ్ ఏ మాత్రం తగ్గకుండా చేస్తున్న ప్రయత్నాలు క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలన్న ప్రయత్నంలో ఉన్నారు. అవసరమైతే ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించడానికి కూడా సిద్ధమయినట్లు కనిపిస్తుంది. ఇటీవల మీడియాలకు ఇంటర్వ్యూలు ఇస్తూ కూటమిలో అన్ని పార్టీలు సమన్వయంతో కలసి పనిచేస్తున్నాయని చెప్పిన పవన్ కల్యాణ్ రాజధాని అమరావతి భూములు అదనంగా సేకరించే విషయంలో మాత్రం తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టేశారు. రాజధానికి అదనపు భూమిని ఇవ్వడంలో బలవంతం ఏమీ లేదని, ఇష్టపూర్వకంగా ఇస్తేనే ప్రభుత్వం తీసుకుంటుందని, బలవంతంగా మాత్రం తీసుకోదని ప్రభుత్వం తరుపున చెప్పారంటే ఆయన అదనపు భూ సేకరణను వ్యతిరేకించినట్లే కనపడుతుంది. రాజధాని రైతుల్లో నెలకొన్న అసంతృప్తిని ఆయన గమనించి ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనిపిస్తుంది. జనసేన ఎమ్మెల్యేలతో పాటు కూటమి పార్టీల్లోని ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను కూడా ఆయన పసిగట్టినట్లు సమాచారం. స్థానికంగా సమస్యలను పరిష్కరించలేకపోతుండటంతో నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేల పనితీరు పట్ల అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. జనసేనకు చెందిన ఇరవై మంది ఎమ్మెల్యేల్లో దాదాపు పదిహేను మంది ఎమ్మెల్యేలపై అసంతృప్తి ఉన్నట్లు సర్వే ద్వారా తేలడంతో వారిని పిలిచి క్లాస్ పీకేందుకు సిద్ధమయ్యారని చెబుతున్నారు. త్వరలోనే ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి రానున్న నాలుగేళ్ల పాటు కష్టపడి పనిచేసి మంచి మార్కులు తెచ్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దక్కవన్న హెచ్చరికలు కూడా పవన్ జారీ చేసే అవకాశముందని తెలిసింది. మొత్తం మీద ఆగస్టు నెలలో ఎమ్మెల్యేలకు పవన్ కల్యాణ్ సీరియస్ గానే వార్నింగ్ ఇచ్చే అవకాశముంది.

## విశాఖ రైల్వే జోన్ పనులు షురూ...

విశాఖపట్టణం, జూలై 25, ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ముఖ్యంగా ఉత్తరాంధ్రవాసులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రైల్వే జోన్ ఏర్పాటులో మరో ముందడగు పడింది. విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. జోన్ పరిధి, డివిజన్లు, సిబ్బంది, ఇతర వివరాలతో కూడిన నివేదికను రైల్వే బోర్డుకు పంపగా.. పరిశీలించి కొన్ని మార్పులతో ఆమోదం తెలిపింది. ఈ మేరకు దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జోన్ సరిహద్దులు, డివిజన్లు, సిబ్బంది వివరాలతో కూడిన డీపీఆర్‌ను ఆమోదించింది. రైల్వే బోర్డు కొన్ని ప్రతిపాదనలను తిరస్కరించగా.. కొత్తగా పోస్టులు సృష్టించకూడదని, ఉన్న సిబ్బందిని సర్దుబాటు చేయాలని ఆదేశించింది.దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆస్తులు, సిబ్బందిని కొత్త జోన్‌కు బదిలీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రైల్వే బోర్డు.. నీ తూర్పు కోస్తా రైల్వే, దక్షిణ మధ్య రైల్వే జోన్ల పరిధిలోని సిబ్బంది, ట్రాక్ మెషీన్లు బదిలీ చేయడానికి అంగీకరించలేదు.

# రోజా నోరు తెస్తున్న తంటా

తిరుపతి, జూలై 25 వైసీపీకి మాజీ మంత్రి రోజా లాంటి వారు అస్సెట్ అవుతారనుకుంటే భారంగా మారుతున్నారు. బరువుగా పార్టీకి తయారవుతున్నారు. అరెస్ట్ లతో కాస్తో కూస్తో వైసీపీకి సానుభూతి లభిస్తుందని భావిస్తే, రోజా లాంటి వారితో ఉన్నదంతా తుడిచిపెట్టుకుపోతుంది. రోజా చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగానే కాదు.. సాధారణ జనానికి కూడా మంట తెప్పిస్తున్నాయి. రోజా లాంటి నేతల నోళ్లను కొన్నాళ్లపాటు అదుపులో పెట్టకపోతే జగన్ కు వచ్చే ఎన్నికల్లోనూ తీరని నష్టం జరుగుతుందన్న విశ్లేషణల్లో వాస్తవముంది. రోజా నోటికి ప్లాస్టర్ వేయాలని సొంత పార్టీ నేతలే కోరుతున్నారంటే ఆమె ఏ రేంజ్ లో మాట్లాడిందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా జగన్ ఇటువంటి నేతల విషయంలో సీరియస్ డెసిషన్ తీసుకోవాలంటున్నారు ఆర్కే రోజాపై నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టాల్సిందే. అయితే ఆ వ్యాఖ్యలతో వచ్చిన సానుభూతిని రోజా తన వ్యాఖ్యలతో తనకు తానే చెరిపేసుకున్నారు. పార్టీని కూడా డ్యామేజ్ చేశారు. నగరిలో నిర్వహించిన రీకాలింగ్ చంద్రబాబు కార్యక్రమంలో పాల్గొన్న రోజా రాష్ట్రంలో ఎమ్మెల్యేలుగా గాలిలో గెలిచిన గాలిగాళ్లే ఎక్కువైపోయారంటూ విమర్శలు చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ వీకెండ్ నాయకులు అని ఫైర్ అయ్యారు. ఒక్కరు కూడా ప్రజల దగ్గరికి వెళ్లి వాళ్ల కష్టం ఏంటో అడగరని రోజా అన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే టీడీపీ, జనసేన నేతలు అమెరికా పారిపోవాలని చెప్పారు. చంద్రబాబు డబ్బులు ఎక్కువగా ఇస్తున్నారని అందుకే పవన్ కళ్యాణ్‌కు పిచ్చి బాగా ముదిరిపోయిందంటూ ఆరోపించారు... రాష్ట్రంలో గాలిలో గెలిచిన గాలిగాళ్లు ఎక్కువైపోయ్యారు. ఇప్పుడే హైదరాబాద్‌కు పారిపోయే వాళ్లు.. రేపు జగనన్న ప్రభుత్వం వస్తే వీళ్లు హైదరాబాద్ కాదు.. అమెరికాకు పారిపోతారంటూ రోజా చేసిన వ్యాఖ్యలు పార్టీని ఖచ్చితంగా ఇబ్బది పెట్టేవే. ఆ రోజు మిమ్మల్ని కాపాడటానికి ఎవ్వరు ఉండరని, వీళ్లని నమ్మితే ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లని మీరు టార్చర్ పెట్టినా.. కేసులు పెట్టించినా.. కొట్టినా.. దానికి 100 రెట్లు మీకు వడ్డీతో కూడా తిరిగి ఇచ్చేస్తామంటూ రోజా చేసిన హెచ్చరికలతో కాస్తో కూస్తో వైసీపీ నేతల వరస అరెస్ట్ లతో వచ్చిన సానుభూతి పోయిందని అంటున్నారు. రోజాకు ఆవేశం తప్ప ఆలోచన లేదని, సినీ రంగం నుంచి రావడంతో డైలాగులు ఆకట్టుకునేలా అనిపించినా అవి మాత్రం వచ్చే ఓట్లను రాకుండా చేస్తాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి.



# కాకాణి... ఓవర్... ఇప్పుడు అనిల్

నెల్లూరు, జూలై 25, నెల్లూరులో మరో వైసీపీ కీలక నేత చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. కూటమి హిట్ లిస్ట్‌లో ఉన్న లీడర్లలో మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ కూడా ఒకరని టీడీపీ నేతలు ఆఫ్ ది రికార్డులో చెబుతూ వస్తున్నారు. ఈ క్రమంలోనే ఓడినప్పటి నుంచి నెల్లూరుకు దూరంగా ఉంటూ తన పని తాను చేసుకుంటున్నారు అనిల్‌కుమార్ యాదవ్. అయితే లేటెస్ట్‌గా మైనింగ్ కేసులో అనిల్‌కుమార్‌కు ఉచ్చు బిగిసేలా కనిపిస్తోంది. క్వార్జ్ అక్రమ తవ్వకాలతో వందల కోట్లు పోగేశారని ఆరోపిస్తూ నెల్లూరుకు చెందిన వైసీపీ నేతలను పోలీసులు అరెస్టు చేస్తున్నారురుస్తుం మైన్స్ తవ్వకాల్లో నెల్లూరు జిల్లాకు చెందిన మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇప్పటికే అరెస్ట్ అయి జైలులో ఉన్నారు. ఇక వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకుడు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు హైదరాబాద్లో అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చిన సమాచారంతో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు ఉచ్చు బిగిస్తున్నట్లు చెబుతున్నారు. ఇప్పుడు శ్రీకాంత్ రెడ్డి వాంగ్మూలం ఆధారంగా అనిల్ కుమార్ యాదవ్‌పై చర్యలు తీసుకుంటే నెల్లూరులోని ముఖ్యమైన ఇద్దరు నేతలు ఇరుక్కున్నట్లేనని అంటున్నారు.అక్రమ క్వార్జ్ తవ్వకాలతో సంపాదించిన సొమ్ముతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసినట్లు శ్రీకాంత్ రెడ్డి విచారణలో చెప్పారంటున్నారు. లీజు గడువు ముగిసినా రుస్తుం మైన్ నుంచి క్వార్ట్జ్ తీశామని..మాజీ మంత్రి కాకాణి, అనిల్ కుమార్ యాదవ్ అండతో గూడూరు, సైదాపురం, చిల్లకూరు, వెంకటగిరి ప్రాంతాల్లో మామూళ్లు వసూలు చేశామని శ్రీకాంత్ రెడ్డి వాంగ్మూలం ఇచ్చారటటన్ను క్వార్జ్‌కు రూ.7వేల నుంచి రూ.10 వేలు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలిందని చెబుతున్నారు. మైనింగ్ ద్వారా వసూలు చేసిన డబ్బుతో భారీగా భూములు కొని,వందల ఎకరాల భూమిలో రియల్ వెంచర్లు వేశారనే అలిగేషన్ ఉంది. అక్రమ మైనింగ్ కేసులో ఇప్పటికే 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో కాకాణి 2 నెలలుగా రిమాండ్లో ఉన్నారు. త్వరలోనే అనిల్‌కుమార్ యాదవ్‌కు అరెస్టు చేస్తారని ప్రచారం జరుగుతోంది.మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ముందు నుంచి టీడీపీకి టార్గెట్‌గా ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. 2014లో టీడీపీ పవర్‌లో ఉన్నప్పుడు అపోజిషన్‌లో ఆయన చేసిన హడావుడి ఒక ఎత్తు అయితే. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక మంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్, పవన్‌ను ఉద్దేశించి అనిల్ కుమార్ చేసిన వ్యాఖ్యలు కూటమి ఇంకా మరిచిపోలేదంటున్నారు.టైమ్ చూసి..అన్ని ఆధారాలు దొరికినప్పుడు ఏదో ఒక కేసులో అనిల్‌కుమార్‌ను రౌండప్ చేస్తారని కూటమి పవర్‌లోకి వచ్చినప్పటి నుంచి ప్రచారం జరుగుతోంది. అయితే శ్రీకాంత్‌రెడ్డి అరెస్ట్‌తో అనిల్ కుమార్ వసూళ్ల దందా..అక్రమ మైనింగ్ వ్యాపారం మొత్తం వెలుగులోకి వచ్చిందని అంటున్నారు. పక్కా ఆధారాలు దొరికాయని..శ్రీకాంత్‌రెడ్డి వాంగ్మూలంతో అనిల్‌కుమార్ ఇరికిపోవడం పక్కా అన్న ప్రచారం బయలుదేరింది. ఈనేపథ్యంలోనే ఈ వీకెండ్‌లో అనిల్‌కుమార్ అరెస్ట్ ఉండొచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఏం జరగబోతుందో చూడాలి మరి.



# చెత్త ఇవ్వండి... డబ్బులు తీసుకోండి

విజయవాడ, జూలై 25,ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. స్వచ్ఛ రథం పేరుతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా.. సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పనికిరాని వస్తువులను సేకరిస్తారు. వాటికి బదులుగా డబ్బులు లెక్కించి, అవసరమైన సరుకులు ఇస్తారు. గుంటూరు జిల్లాలో ఈ కార్యక్రమం ఈ నెల 10న ప్రారంభమైన సంగతి తెలిసిందే.. తాజాగా ఎన్టీఆర్ జిల్లాలో ఆగస్టు 1 నుంచి ప్రారంభించడానికి ఏర్పాట్లు చేశారు. పైలట్ ప్రాజెక్టుకు ఎంపిక చేశారు. ఈ మేరకు ఒక వాహనాన్ని అద్దెకు తీసుకున్నారు.. దానిని స్వచ్ఛ రథంలా మార్చారు. ఆగస్టు 1 నుంచి అధికారులు రోజూ రెండు వార్డులు తిరిగేలా ఈ కార్యక్రమాన్ని ప్లాన్ చేశారు. ఈ మేరకు వారంలో రెండు సార్లు గ్రామాల్లో ఇళ్ల దగ్గరకు వెళ్లి చెత్తను సేకరిస్తారు.. వాటికి బదులు డబ్బులు లెక్కగట్టి వాహనం వెనుక భాగంలో ఉండే నిత్యావసర సరుకులు ఇస్తారు. వాహనం ముందు భాగంలో పొడి చెత్తను ఉంచుతారు. ఈకార్యక్రమం విజయవంతమైతే ఇతర ప్రాంతాలకు కూడా విస్తరిస్తామంటున్నారు.గుంటూరు జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నారు. పలు గ్రామాల్లో స్వచ్ఛ రథం ద్వారా చెత్త, వ్యర్థాలను సేకరించి వాటికి డబ్బులు విలువ కట్టి సరుకులు ఉచితంగానే అందజేస్తున్నారు. గుంటూరు సమీపంలోని 11 గ్రామాలకు స్వచ్ఛ రథం ప్రతి 15 రోజులకోసారి వెళ్లేలా ప్లాన్ చేశారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా డబ్బాల్లో వేయాలని సూచిస్తున్నారు. ప్రజలు ఆ వ్యర్థాలను తీసుకొచ్చి స్వచ్ఛ రథం దగ్గర అప్పగిస్తే.. తూకం వేసి కిలోకి రూ. 16 నుంచి రూ. 20 వరకు విలువ కడుతున్నారు. ఆ తర్వాత ఆ విలువను బట్టి నిత్యావసరాలు, వస్తువులు అందజేస్తున్నారు. స్వచ్ఛ రథం సిబ్బందికి ప్యాకెట్లు, ప్యాకింగ్ కవర్లు, పాత పేపర్లు, గాజు సీసాలు, ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లు, పనికిరాని వస్తువులు, అట్టలు, ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలు, కంప్యూటర్లకు సంబంధించిన వస్తువులు, నూనె డబ్బాలు ఇలా పనికిరాని వస్తువుల్ని తీసుకొచ్చి ఇవ్వొచ్చు. ఈ స్వచ్ఛ రథం పర్యవేక్షణ కోసం సచివాలయంలోని ఓ ఉద్యోగిని కేటాయించారు అధికారులు.

# సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఈనెల27,28 న క్రీడా పోటీలు

బేతంచర్ల: బేతంచర్ల పట్టణంలోని సరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాలలోఈనెల 27,28,వ తేదీలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ కమిటీ గౌరీ హుస్సేన్ రెడ్డి,మారుతి శర్మ,గుండా గోపాల్ తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థినులకు చదువుతోపాటు సాంప్రదాయంతోపాటు విద్యార్థి విద్యార్థినులు దృఢంగా ఉండడం కోసం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ క్రీడా పోటీల్లో విద్యార్థి విద్యార్థినులు దాదాపు 400 నుండి 500 వరకు విద్యార్థులు ఈ క్రీడలలో పాల్గొంటున్నారని తెలిపారు.ఈ క్రీడాలు సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల,శేషారెడ్డి ఉన్నత పాఠశాలల నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దిలేటిస్వామి,సురేష్,లక్ష్మీ నారాయణ,కందగడ్డల మాణిక్యం శెట్టి,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయాలే లక్ష్యంగా చోరీలు

చందానగర్,చందానగర్ మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిల్లో దేవాలయాల్లో వరస చోరీలు జరుగుతున్నాయి. దుండగులు హుండిలను పగలగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయిబాబా మందిరంలో దొంగతనానికి పాల్పడ్డారు. అదేవిధంగా మియాపూర్ సాయిబాబా గుడి లోను హుండీలను పగలగొట్టి డబ్బులు ఎత్తుకేళ్లానే. దేవాలయాల అర్చకులు పోలీసులకు సమాచారం అందించారు. మియాపూర్,చందానగర్ పోలీసులు క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరిస్తున్నారు.

సీసీటీవీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. చందానగర్ మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దేవాలయాలోని హుండిలను లక్ష్యంగా చేసుకుని దోంగతనాలకు పాల్పడుతున్నారు దుండగులు. నెల రోజుల్లో మూడు దేవాలయాల్లో దొంగతాననికి పాల్పడ్డారు. హుండీలను ఎత్తుకేళ్లిన నిందుతులను పోలిసులు ఇప్పటివరకు పట్టుకోకపోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# స్లిమ్ గా కావాలని చూస్తున్నారా? అయితే కొబ్బరినూనె మ్యాజిక్ ట్రై చెయ్యండి!



ఆరోగ్యంగా ఉండాలని ఎవరి కోరుకోరు? ఈ భూమి మీద ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్యంగాను, అందంగా ఉండాలని కోరుకుంటారు. అంతేకాదు నాజుగ్గా ఉండాలని కూడా కోరుకుంటారు. అటువంటివారు బరువు తగ్గడం కోసం ఎన్నెన్నో చేస్తూ ఉంటారు. జిమ్ కు వెళ్లడం, డైట్ ఫాలో అవ్వడం ఇలా ఎన్ని చేసినప్పటికీ మంచి ఫలితం రాదు అటువంటివారు కొబ్బరినూనె మీ శరీరంపైన బరువు తగ్గడం కోసం చేసే మ్యాజిక్ తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు. కొబ్బరినూనెలో ఫుల్ పోషకాలు కొబ్బరి నూనెలో చాలా పోషకాలు ఉంటాయి. కొబ్బరి నూనె శరీరానికి కావలసిన ఎన్నో మంచి గుణాలతో సమ్మిళితమై ఉంటుంది. కొబ్బరి నూనెలో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వు ఆమ్లాలు చాలా ఉంటాయి. ఇవి ఆహారంలో అదనపు కొలెస్ట్రాల్ ను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. సహజంగా కొబ్బరి నూనె జుట్టు ఆరోగ్యానికి మాత్రమే ఉపయోగిస్తారు కానీ వంటకు కొబ్బరి నూనెను ఉపయోగించడం ఎంతో మంచిది. బరువు తగ్గాలంటే కొబ్బరి నూనె ఇలా తీసుకోవాలి చాలా ఆరోగ్యకరమైన కొబ్బరి నూనె వినియోగం వల్ల బరువు బాగా తగ్గే అవకాశం ఉంటుంది. కొబ్బరి నూనెను పరగడుపున తీసుకుంటే నెలరోజుల్లో మీ శరీరంలో చాలా మంచి మార్పు వస్తుంది. కొబ్బరినూనె బొద్దు కొవ్వును తగ్గిస్తుందని చెప్తారు. బరువు తగ్గాలనుకునేవారు కొబ్బరినూనెను ఏ విధంగా తీసుకోవాలి అంటే ఖాళీ కడుపుతో ప్రతిరోజు ఒక టీ స్పూన్ కొబ్బరి నూనె తాగడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. కొబ్బరి నూనెతో చర్మం కాంతివంతం కొవ్వు త్వరగా తగ్గుతుంది. గోరువెచ్చని నీటిలో ఒక స్పూన్ కొబ్బరినూనె కలుపుకుని తాగినా మంచి ప్రయోజనం ఉంటుంది. దీనిని ప్రతిరోజు కచ్చితంగా పాటించటం వల్ల శరీరంలో పేరుకుపోయిన చెడు కొవ్వు నుండి విముక్తి లభిస్తుంది. ఒకే నెలలో మూడు కిలోల వరకు బరువు తగ్గడానికి అవకాశం ఉంటుంది. కొబ్బరినూనె మన చర్మాన్ని కాంతివంతం చేస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. కొబ్బరినూనె ఇలా తీసుకున్నా లాభమే మనం తినే ఆహారంలో ఉండే చెడు కొవ్వులు మన శరీరంలో పేరుకుపోయి బరువు పెరగడానికి కారణమవుతాయి. అయితే కొబ్బరి నూనెలో ఉండే ట్రై గ్లిజరైడ్స్ ఇతర కొవ్వుల కంటే ఆరోగ్యకరంగా ఉంటాయి. ఇక కొబ్బరి నూనెను తేనెతో కలిపి రోజుకు మూడు నాలుగు సార్లు తీసుకోవడం కూడా ప్రయోజనం ఇస్తుంది.

# తరచూ శుభ్రం చేయకూడని శరీరభాగాలివే!

ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉండాలి. అయితే శుభ్రత పేరుతో పొద్దుకు పది సార్లు స్నానం చేసేవారు ఉంటారు. ఇది ఏమాత్రం మంచిది కాదని చెబుతున్నారు వైద్యనిపుణులు. మన శరీరంలో కొన్ని భాగాలను ఎక్కువగా శుభ్రం చేయకూడదని, వాటికి ఎక్కువగా శుభ్రం చేయడం వల్ల అనేక అనారోగ్యసమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని, ఆయా శరీరభాగాల సెన్సిటివిటీ పెరుగుతుందని చెబుతున్నారు. మరి ఎటువంటి శరీరభాగాలను ఎక్కువ శుభ్రం చేయకూడదనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ముఖాన్ని పదేపదే కడుగుతున్నారా? చాలామంది ముఖం తెల్లగా ఉండాలని, నిగారింపును సొంతం చేసుకోవాలని పదేపదే ముఖాన్ని సబ్బుతో రుద్దుతూ కడుగుతూ ఉంటారు. ఇలా ముఖాన్ని పదేపదే శుభ్రం చేయడం మంచిది కాదు. రోజుకు రెండు సార్లు ముఖం కడుక్కుంటే సరిపోతుంది కానీ తరచూ ముఖాన్ని స్క్రబ్ చేయడం వల్ల ధర్మంలో ఉన్న సహజ నూనెలు తొలగిపోయి ముఖం అందవిహీనంగా తయారవుతుంది. కనుక ముఖాన్ని పదేపదే ఎక్కువసార్లు రుద్ది శుభ్రం చేయకండి.“ ఈ శరీర భాగాన్ని ఎక్కువ శుభ్రం చేస్తే జరిగేదిదే ఇక ముక్కు లోపలి భాగాన్ని కూడా మనం ఎక్కువసార్లు శుభ్రం చేయకూడదు. ముక్కు లోపలి భాగంలో గాలిని శుభ్రపరిచే తేమను అందించే ఒక పొర ఉంటుంది. దీనిని ఊరికే ఎక్కువసేపు నీళ్లతో శుభ్రం చేస్తే ఈ పొర దెబ్బతిని, శుభ్ర పరిచే ఫిల్టర్ దెబ్బ తింటుంది. దీనివల్ల గాలిలో ఉన్న దుమ్ము చూడు ఈజీగా లోపలికి వెళుతుంది. ఈ శరీర భాగం విషయంలో జాగ్రత్త ఇక ఎక్కువగా శుభ్రం చేయకూడని శరీర భాగాలలో జననేంద్రియాలు కూడా ఒకటి. ఇవి చాలా సున్నితంగా ఉంటాయి. ఎక్కువసేపు సబ్బుతో రుద్దుతూ, నీళ్లతో తరచూ శుభ్రం చేస్తే దానికి ఉండే పీహెచ్ స్థాయిలు దెబ్బతింటాయి. సాధారణంగా ఒకటి రెండుసార్లు జననేంద్రియాలను శుభ్రం చేసుకోవచ్చు. కానీ పదే పదే సబ్బు రుద్దుతూ జననేంద్రియాలను శుభ్రం చేయడం మంచిది కాదు. ఎక్కువ శుభ్రం చేయకూడని శరీర భాగాలివే చాలామంది పాదాల మధ్య భాగంలోనూ, కంటి చుట్టూ ఉన్న ప్రాంతాన్ని తరచూ శుభ్రం చేస్తూ ఉంటారు. ఇలా శుభ్రం చేయడం కూడా మంచిది కాదు. కంటి చుట్టూ ఉన్న ప్రాంతాన్ని ఎక్కువసేపు నీటితో శుభ్రం చేస్తే ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది పాదాల మధ్య భాగం కూడా చాలా సున్నితంగా ఉంటుంది. దానిని కూడా ఎక్కువసేపు రుద్దుతూ శుభ్రం చేయకూడదు. ఎక్కువసేపు రుద్దితే మురికి పోతుందని అనుకుంటే అది పొరపాటు. శరీరంలోని భాగాలను వాటి సున్నితత్వాన్ని దృష్టిలో పెట్టుకుని మాత్రమే శుభ్రం చేసుకోవాలి.



# అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, విటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో విటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్ధక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది. అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.

# బియ్యం తింటున్నారా? ఇది తెలిస్తే అస్సలే తినరు!




చాలామందికి బియ్యం తినే అలవాటు ఉంటుంది. ఇంట్లో ఎన్ని తినే ఆహార పదార్థాలు ఉన్నప్పటికీ వారి మనసు బియ్యం మీదనే పోతూ ఉంటుంది. అటు ఇటు తిరుగుతూ కాసిన్ని బియ్యాన్ని నోట్లో వేసుకుని తింటూ ఉంటారు. కానీ ఇళ్లల్లో పెద్దవాళ్లు బియ్యం తినకూడదని పదేపదే చెబుతారు. అయితే ఈ విధంగా బియ్యాన్ని తినడం వల్ల ఏం జరుగుతుంది? బియ్యం తినే అలవాటు ఈ లోపంతోనే ఎందుకు మన పెద్దవాళ్లు బియ్యం తినకూడదని పదే పదే చెబుతారు? అసలు వద్దన్నా వాళ్ళు బియ్యం ఎందుకు తింటారు? అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. చాలామందిలో ఎవరు వద్దన్నా సరే బియ్యం తిని అలవాటు ఉంటుంది. పోషకాహార లోపం వల్లే ఈ సమస్య ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఐరన్ డెఫిషియన్సీ వల్ల, విటమిన్ బి12 శరీరంలో తక్కువగా ఉండడం వల్ల బియ్యాన్ని తినాలని చాలామంది ఫీల్ అవుతూ ఉంటారు “మజ్జిగన్నంలో పచ్చి ఉల్లిపాయ తింటున్నారా? ఇది తెలుసుకోండి” బియ్యాన్ని నేరుగా తింటే జరిగేదిదే బియ్యంలో మన శరీరానికి కావలసిన విటమిన్లు, ఖనిజాలు, క్యాల్షియం, ఫైబర్, ఐరన్, థియామిన్, రిబో ఫ్లేవిన్ తో సహా ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. అయితే బియ్యాన్ని పచ్చిగా తింటే మాత్రం అది ఏమాత్రం మనకు ఆరోగ్యాన్ని ఇవ్వదు. వండుకోకుండా బియ్యాన్ని నేరుగా తింటే ఎన్నో వ్యాధుల బారిన పడాల్సి వస్తుంది. వండుకోకుండా బియ్యాన్ని తినడం వల్ల జీర్ణ సమస్య వస్తుంది. బియ్యం తినే వారిలో ఈ అనారోగ్య సమస్యలు కడుపునొప్పితో బాధపడాల్సి వస్తుంది. బియ్యాన్ని నేరుగా తినడం వల్ల శారీరకంగా అలసట, బలహీనత వంటి సమస్యలు వస్తాయి. బియ్యం లో లెక్టిన్ అనే మూలకం ఎక్కువ మొత్తంలో ఉండడం వల్ల ఇది కడుపు ఉబ్బరాన్ని, మలబద్ధకాన్ని, కడుపునొప్పి వంటి సమస్యలను కలిగిస్తుంది. బియ్యం ప్రేగు కదలికలలో ఇబ్బందిని కలిగిస్తుంది. బియ్యాన్ని నేరుగా తినడం వల్ల మూత్రపిండాల సమస్యలు వస్తాయి. ఉనీజూజీశ్రీ ఎజీటీఎజీ: రామ్ గోపాల్ వర్మకు మూడు నెలల జైలు శిక్ష..! 5 5 నీరసం, రక్త హీనత సమస్యలతో ఇబ్బంది బియ్యం సులభంగా జీర్ణం కాదు కాబట్టి వీటిని తింటే వాంతులు, విరోచనాలు అయ్యే అవకాశం కూడా ఉంది..ఇక వీరు బియ్యం తినడం వల్ల రక్తంలోని తెల్ల రక్త కణాలు చనిపోతాయి. ముఖం పాలిపోతుంది. ఎప్పుడూ నీరసంగా డల్ గా తయారవుతారు. బియ్యం తినేవారిలో ఉత్సాహం లోపిస్తుంది. రక్తహీనత సమస్య వస్తుంది.

# రాత్రిపూట భోజనం చేయకుండా టిఫిన్ తింటున్నారా? ఇది తెలుసుకోండి!

ప్రస్తుత రోజుల్లో భోజనం చేయడాన్ని చాలామంది తగ్గించే స్తున్నారు. బిర్యానీలు అందుబా టులోకి వచ్చిన తర్వాత సమయవే ళలు లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు బిర్యానీలు.. అందులోను మాంసాహార బిర్యానీలు లాంగించేసి అనారోగ్యాలకు గురవుతున్నారు. కొంతమంది సమయం లేదని, మరికొందరు డైటింగ్ అంటూ రాత్రిపూట భోజనం మానేసి టిఫిన్ తింటుంటారు. ఆరోగ్య పరంగా ఇది చాలా క్లిష్టమైన విషయం. దీనివల్ల ప్రయోజనాలేమిటి? నష్టాలేమిటి? అనే విషయాలను తెలుసుకుందాం. భోజనం మానేయడంవల్ల కలిగే లాభాలు బరువు తగ్గడానికి సహాయపడుతుంది... రాత్రిపూట తినే ఆహారం సాధారణంగా జీర్ణం కాకుండా కొవ్వుగా మారిపోతుంది. అందుకే రాత్రి భోజనం మానేయడం వల్ల కొంతమేర బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మెరుగైన నిద్ర... రాత్రి భోజనం చేయకుండా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ పనిభారం తగ్గుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది...“ప్రతిరోజు సబ్బుతోనే స్నానం చేస్తున్నారా?... ఇది తెలుసుకోండి!” రాత్రిపూట భోజనం మానేయడం వల్ల కలిగే నష్టాలు శక్తి లేకపోవడం... రోజంతా పనిచేసిన తర్వాత శరీరానికి శక్తి అవసరం. రాత్రి భోజనం మానేస్తే శరీరానికి కావాల్సిన శక్తి లభించదు.



దీంతో మరుసటి రోజు ఉదయం నీరసంగా అనిపించవచ్చు. జీర్ణ సమస్యలు... రాత్రిపూట భోజనం మానేస్తే అజీర్తి, ఆమ్లం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పోషకాల లోపం... రాత్రి భోజనంలో అవసరమైన పోషకాలు లభించకపోతే శరీరానికి పోషకాల లోపం ఏర్పడుతుంది. రాత్రిపూట తేలికపాటి టిఫిన్ తీసుకోవడం మంచిది. ఏమేం తినాలి.. ఏమేం తినకూడదంటే ఒక గ్లాస్ పాలు తాగాలి. గుడ్డు తింటే మంచిది. మొక్కజొన్న, ఫ్రూట్ సలాడ్, మొక్కజొన్న రొట్టె లాంటివి తినొచ్చు. కారంగా ఉన్న ఆహారం, ఎక్కువగా నూనె వాడిన ఆహారం, మసాలా ఆహారం, చక్కెర అధికంగా ఉన్న ఆహారం తీసుకోకూడదు. రాత్రి 7.00 గంటల తర్వాత తినడం మంచిది కాదు. తక్కువ పరిమాణంలో తినడంతోపాటు త్వరగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలి. రాత్రిపూట భోజనం చేయడం లేదా మానేయడం అనేది వ్యక్తిగత నిర్ణయం.





# ఎన్టీఆర్ కోసం కథం సిద్ధం చేస్తున్న బాబీ



టాలీవుడ్ యంగ్ దర్శకుడు బాబీ బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌తో స్టార్ దర్శకుడిగా మారుతున్నాడు. ఈ  ఏడాది ఆరంభంలో నందమూరి బాలకృష్ణతో డాకు మహారాజ్ ను డైరెక్ట్ చేసిన బాబీ సూపర్ హిట్ అందుకున్నాడు. ముఖ్యంగా బాబీ గత సినిమాల కంటే డాకు మహారాజ్ ను టెక్నీకల్ గా, విజువల్ గా అద్భుతంగా తెరకెక్కించాడనే పేరు తెచుకున్నాడు. అటు చిరుకు వాల్తేర్ వీరయ్య, ఇటు బాలయ్యకు డాకు మహారాజ్ తో సీనియర్ హీరోలను బాబీ బాగా హ్యాండిల్ చేయగలడు అని నిరూపించాడు. డాకు మహారాజ్ వచ్చి దాదాపు ఆరు నెలలు దాటుతోంది. చిరుతో మరో సినిమా చేయబోతున్నాడు అని ఆ మధ్య టాక్ వినిపించింది. కానీ చిరు ఇతర సినిమాలతో బిజీగా ఉన్నాడు. అలాగే బాలయ్యతో కూడా మరో సినిమా చేయబోతున్నాడని కూడా టాక్ కూడా ఉంది. గోపీచంద్ మలినేనితో బాలయ్య  చేయబోతున్న సినిమా తర్వాత బాబీ సినిమా ఉండే ఛాన్స్ ఉంది. అయితే ఇప్పుడు మరొక న్యూస్ టాలీవుడ్‌లో హాల్ చల్ చేస్తోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కోసం దర్శకుడు ఓ కథ రెడీ చేస్తున్నాడట. ఈ సినిమా పూర్తిగా అవుట్ అండ్ అవుట్ హై యాక్షన్ గా ఉండబోతుందట. డాకు మహారాజ్ లోని యాక్షన్ ఎపిసోడ్స్ కు విశేషమైన ఆదరణ లభించింది. ఇప్పుడు అంతే స్థాయి హై యాక్షన్ తో పవర్ఫుల్ స్టోరీ రాస్తున్నాడట బాబీ. గతంలో వీరి కంబోలో వచ్చిన జై లవ కుశ సూపర్ హిట్ గా నిలిచింది. వరుస సినిమాలను లైన్ లో పెట్టిన బాబీతో సినిమాను ఎప్పుడు చేస్తాడనేది ఇప్పుడు చర్చ.

# పెద్ది మూవీ కోసం విలేజ్ సెట్

'ఉప్పెన'తో సెన్సేషనల్ డెబ్యూ ఇచ్చిన బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో రామ్‌చరణ్‌తో పెద్ది మూవీ తెరకెక్కుతోంది. కథకు ప్రధానమైన సన్నివేశాలు విజయనగరం నేపథ్యంలో చిత్రీకరించాల్సి ఉంది. అయితే అక్కడి వాతావరణం షూటింగ్‌కు అనుకూలంగా లేకపోవడంతో, ఆ సీన్లను హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సెట్ వేసి తీయాలని చిత్రబృందం నిర్ణయించింది. ఈ సెట్ కోసం ఏకంగా రూ. 5 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు- సమాచారం. ఈ సినిమా రూరల్ స్పోర్ట్స్ డ్రామా కాగా, ఇందులో రామ్ చరణ్ ఒక క్రికెటర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే విడుదలైన చిన్న గ్లింప్స్‌కి అభిమానుల నుంచి భారీ స్పందన వచ్చింది. కథ, లుక్ విభిన్నంగా ఉండనుందని తెలుస్తుంది. వచ్చే ఏడాదిలో ఈ మూవీ రిలీజ్ కానుంది. చిత్రానికి ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ట్యూన్స్ రెడీ అయ్యాయని సమాచారం. మాస్ నేపథ్యంలో సాగే కథకు రెహమాన్ ఇచ్చే మ్యూజిక్ ఎంతగా ఎలివేట్ చేస్తుందో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ- జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. దేవరతో టాలీవుడ్ ఎంట్రీ- ఇచ్చిన ఆమె, వెంటనే రామ్ చరణ్ సరసన ఛాన్స్ కొట్టేసింది. ఇక 'పెద్ది' కోసం రామ్ చరణ్ బాడీ ట్రాన్స్ఫర్మేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాడు.. ఇటీ-వల ఆయన జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



# ఉస్తాద్ భగత్ సింగ్‌లో మరో హీరోయిన్

## శ్రీలీలకు తోడుగా రాశీఖన్నా చేరిక




పవన్ కల్యాణ్ ,హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా అప్‌డేట్స్ కోసం పవన్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి ఈ టీమ్ ఓ అప్‌డేట్‌ను అందించింది. ఇందులో శ్రీలీలతో పాటు మరో కథానాయిక కూడా ఉన్నట్లు- తెలుపుతూ పోస్టర్‌ను పంచుకుంది. ఉస్తాద్ భగత్‌సింగ్'లో నటి రాశీఖన్నా భాగమైనట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడీ విషయాన్నే దర్శక నిర్మాతలు అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'శ్లోక' పాత్రలో కనిపించనున్నట్లు వెల్లడించారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెస్తుందన్నారు. ప్రస్తుతం ఆమె షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు- చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో శ్రీలీల భాగమవగా ఇప్పుడు రాశీ కూడా ఇందులో నటిస్తుండడం మరింత ఆసక్తిగా మారింది. గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇకపోతే పవన్ నటించిన 'హరి హర వీరమల్లు' జులై 24న విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్ లుక్‌కు అందరూ ఫిదా అయ్యారు. దీనిపై ఓ అభిమాని పోస్ట్ పెట్టగా.. దానికి హరీశ్ శంకర్ సరదాగా రిప్లై ఇచ్చారు. పవన్ ఉస్తాద్ లుక్ అదిరిపోయింది.

# రామాయణ సినీ పరిశ్రమను మలుపు తిప్పుతుంది

## దర్శకుడు అశ్విన్ కుమార్ విశ్వాసం

బాలీవుడ్‌లో తెరకెక్కుతోన్న 'రామాయణ' ఇండస్ట్రీని ఒక మలుపు తిప్పుతుందని దర్శకుడు అశ్విన్ కుమార్ విశ్వాసంగా ఉన్నారు. ఆయన దర్శకత్వం వహించిన 'మహావతార్: నరసింహ' జులై 25న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మైథలాజికల్ సినిమాల గురించి మాట్లాడారు. ఆదిపురుష్' వైఫల్యానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. దీన్ని నేను ఇప్పుడు మళ్లీ వివరించలేను. అయితే దానినుంచి ఇండస్ట్రీ ఎన్నో పాఠాలు నేర్చుకుంది. అదే ముగింపు కాదు. ఇలాంటి గొప్ప కథలను ఎన్నిసార్లు రూపొందించినా ప్రేక్షకులు ఆసక్తిగానే చూస్తారు. ఇప్పుడు ఇదే కథపై బాలీవుడ్‌లో రామాయణ వస్తుంది. అందరి ఆశలు ఈ చిత్రం పైనే ఉన్నాయి. అది ఇండస్ట్రీలో చరిత్ర సృష్టిస్తుందనే నమ్మకం నాకు ఉంది. సినిమాకు బడ్జెట్ మాత్రమే ప్రామాణికం కాదు. కథను ఎలా చూపిస్తామనేది ముఖ్యం. 'మహావతార్: నరసింహ' ముఖ్య ఉద్దేశం అదే. ఈ చిత్రం ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని పంచుతుంది. పురాణాల ఆధారంగా తెరకెక్కించే కథలకు త్వరలోనే డిమాండ్ ఏర్పడనుంది' అంటూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'లో భాగంగా ఏడు సినిమాలను అందించనున్న విషయం తెలిసిందే. విష్ణుమూర్తి పది అవతారాలపై సినిమాలను నిర్మించనుంది. దీనిలో భాగంగానే రానున్న మొదటి చిత్రమే 'మహావతార్: నరసింహ'. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ఈ మూవీ విడుదల కానుంది.








# మేఘాలాయ ఘటన ఆధారంగా మూవీ

## ర్యూమర్లను ఖండించిన అమీర్ బృందం

సితారే జమీన్ పర్ విజయం తర్వాత బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన తదుపరి ప్రాజెక్ట్‌గా మేఘాలయ 'హనీమూన్ మర్డర్ కేసు' ను తీయబోతున్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. కొత్తగా పెళ్లయిన రాజా రఘువంశీ హత్యకు గురికావడం, అతని భార్య సోనమ్ ఈ కేసులో నిందితురాలిగా ఉండటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సంఘటన ఆధారంగా ఆమిర్ ఖాన్ ఒక క్రైమ్ థ్రిల్లర్ నిర్మించేందుకు ఆసక్తిగా ఉన్నారని, కేసు వివరాలను నిశితంగా పరిశీలిస్తున్నారని వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలన్నీ అవాస్తవాలని ఆమిర్ ఖాన్ తన టీమ్ ద్వారా స్పష్టం చేశారు. మేఘాలయ హత్య కేసు ఆధారంగా తాను ఎటు-వంటి సినిమాను తెరకెక్కించడం లేదని ఆమిర్ తెలిపారు. మరోవైపు ఆమిర్ ఖాన్ ప్రస్తుతం తన నిర్మాణ సంస్థలో పలు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే తన కొడుకుతో ఎక్‌దిన్ చిత్రాన్ని నిర్మిస్తున్న ఆయన తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో కలిసి ఒక సూపర్ హీరో సినిమా చేయనున్నారు. ఇది 2026 ద్వితీయార్థంలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అలాగే 'మహాభారతం' అనే తన డ్రీమ్ ప్రాజెక్ట్‌పై కూడా పనిచేస్తున్నారు.



# సన్ ఆఫ్ సర్దార్ 2..ట్రైలర్ విడుదల




బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సన్ ఆఫ్ సర్దార్ 2. విజయ్ కుమార్ అరోరా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాల్ థాకుర్ కథానాయికగా నటించబోతుంది. రాజమౌళి దర్శకత్వంలో సునీల్ హీరోగా వచ్చిన మర్యాద రామ సినిమాను హిందీలో సన్ ఆఫ్ సర్దార్ అని రీమేక్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇదే సినిమాకు సన్ ఆఫ్ సర్దార్ 2 అంటూ సీక్వెల్‌ను తీసుకువస్తున్నారు మేకర్స్. ఇప్పటికే ఫస్ట్‌లుక్‌తో పాటు- -ట్రైలర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను మొదటగా జూలై 25న విడుదల చేయబోతున్నట్లు- ప్రకటించిన చిత్రబృందం అనుకోని కారణాల వలన వారం వాయిదా వేసింది. దీంతో ఈ చిత్రం జూలై 31న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు- ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి కొత్త ట్రైలలర్‌ను పంచుకుంది.

# రాష్ట్రంలోని ౯,౦౯౮ ఆలయాలకి ౭౭౨ కోట్లతో పునర్నిర్మాణం

**జిల్లాలో ఆధ్యాత్మిక అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది**

**రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి**

**శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్**



శ్రీకాకుళం(విజయసారథి):రాష్ట్రంలో ఆలయాల పునర్నిర్మాణం చేపడుతున్నట్లు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లాకు విచ్చేసిన ఆయన ముందుగా అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని, శ్రీకూర్మంలో ఉన్న శ్రీకూర్మనాధ స్వామి వారిని స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ తో కలసి దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదట అమలు చేసింది ఎన్టీఆర్ భరోసా నెల నెల ఇచ్చే వివిధ రకాల ఫించన్లు ప్రతీ నెల 1వ తేదీ నాటికే ఇస్తున్నామని, ఒక వేళ 1వ తేదీ సెలవు దినమైతే ముందు రోజే ఫించన్లు సచివాలయ సిబ్బంది, ఉద్యోగుల ద్వారా అందిస్తున్నట్లు వివరించారు. గతంలో గ్యాస్ స్టౌవ్ లు మహిళలకు అందించగా ప్రస్తుతం దీపం పథకం ద్వారా రెండు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లికి వందనం కింది ఒకే ఇంటిలో ఎంత మంది ఉంటే అందరికి వర్తింపజేసి వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేసినట్లు చెప్పారు. భారత దేశానికి, మహిళలకు స్వాతంత్ర్యం వచ్చిన రోజు ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జిల్లాలో ఎక్కడికైనా వెళ్ల వచ్చన్నారు. రైతులకు అన్నదాత సుఖీ భవ కేంద్రం ప్రభుత్వం మూడు విడతలలో ఒక్కొక్క రైతుకి 6 వేల రూపాయలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం 14 వేల రూపాయలతో మొత్తం రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు చొప్పున మూడు విడతలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల నుండే అమలు చేయడం జరుగుతోందన్నారు. రైతుల జాబితా ఇప్పటికే సేకరించినట్లు చెప్పారు. రైతులకు పాసు పుస్తకాలు రాజముద్రతో ఉన్న పుస్తకాలను భూమి ఎవరిదైదే వారి పేరునే పాసు పుస్తకాలు రైతులకు అందజేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి కేబినెట్ సమావేశంలోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ లే కాకుండా హామీలు ఇవ్వనివి కూడా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఒక వేధికగా చేసుకొని చిన్న చిన్న సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గోవడానికి సుదూర ప్రాంతం నుండి శ్రీకాకుళం నియోజక వర్గంలో శాసన సభ్యులు గొండు శంకర్ తో పాల్గొంటున్న ట్లు చెప్పారు. ఒక్క రోజే 76 వేల కోట్లు రూపాయలతో విశాఖలో పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తున్నట్లు పేర్కొన్నారు. దేవాదాయ శాఖ పునర్నిర్మాణానికిఒక్క సంవత్సరంలోనే రాష్ట్రంలోని 9,098 ఆలయాలకి 772 కోట్లతో పునర్నిర్మాణం చేయనున్నట్లు వివరించారు. 5523 దూప దీప నైవేద్యాలకి పది వేల రూపాయలు చొప్పున ఇస్తున్నట్లు చెప్పారు. రూ.66.27 కోట్లు ఖర్చు అవుతున్నట్లు చెప్పారు. శ్రీకాకుళం జిల్లాతో పాటు నియోజక వర్గంలో దూప దీప నైవేద్యాల కింద కొత్తగా ఐదు ఇచ్చినట్లు చెప్పారు. పునర్నిర్మాణం కింద మూడు ఆలయాలు ఉన్నాయని, వీటికి 5 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రతిపాదనలు తయారు చేసినట్లు పేర్కొన్నారు. దేవాదాయ శాఖ తోడుగా ఉంటూ అండగా ఉంటుందన్నారు. ఆద్యాత్మిక పరంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జాల్లాలో పునర్నిర్మాణానికి కోటి 96 లక్షలు ఇచ్చి ప్రారంభినట్లు చెప్పారు. 20 కొత్త పనులకు రూ.12.75 కోట్లు మంజూరు చేయడమైనదని, దూప దీప నైవేద్యాలకు 157 ఆలయాల్లో 10 వేలు చొప్పున ఇవ్వడం జరుతుందన్నారు. శ్రీకాకుళం నియోజక వర్గంలో వృద్ధాప్య ఫించన్లు కలిపి 16 వేల 151, వితంతు, వికలాంగ, చేనేత, మత్స్య కార, గీత కార్మికులు, అభయ హస్తం, ఒంటరి మహిళా, తదితరమైనవి కలిపి 33, 703 పంపిణీ చేసినట్లు వివరించారు. దాదాపు ప్రతీ నెల రూ.14,20,55,000/-లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీపం పథకం కింద 4,05,640 మందికి, తల్లికి వందనం కింద 45805 మందికి 59,54,65,000 రూపాయలు జమ ప్రతీ విషయంలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయాన్ని కొన్ని పునర్నిర్మాణం పనులు చేయాల్సి ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చినపుడు పుష్కరిణి ఖాళీ చేయించి భక్తులకు వెసులుబాటు కల్పించాలని ఆదేశాల మేరకు పుష్కరిణిని ఖాళీ చేసినట్లు చెప్పారు. శ్రీకూర్మంలో. ఆర్కిలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరక్టర్ తో పునర్నిర్మాణం పై మాట్లాడడమైనదని మాట్లాడడమైనదని వారు వారం పది రోజుల్లో వచ్చి పరిశీలిస్తామని చెప్పినట్లు చెప్పారు. అరసవల్లి, శ్రీకూర్మనాధుని ఆలయాలను భావితరాలకు అందించేందుకు ఇప్పటికే తగు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం పండుగను రాష్ట్ర పండుగగా ఇప్పటికే నిర్వహించడమైనదని, రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం ఈ యేడాది ప్రారంభమైనదన్నారు. ఈ కార్యక్రమంలో అరసవల్లి దేవస్థానం డిసి కెఎన్ వి ప్రసాద్, విశాఖపట్నం డిసి సుజాత, సింహాచలం రీజనల్ జాయింట్ కమిషనర్ త్రినాధ, కనకమహాలక్ష్మి దేవస్థానం ఈఓ శోభారాణి, గార తహసీల్దార్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఐయామ్ ఏ మార్గదర్శి

**కుప్పంలో 250 పేద కుటుంబాల దత్తత**

**చెప్పడమే కాదు... ఆచరిస్తున్నా**

**ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్**

**కుటుంబాల ఆదాయం పెరిగేలా ప్రణాళికలు... సర్వే**

**ఆగస్టు 15 నుంచి పీ4 మొదటి దశ అమలు**

**ఐయాం మార్గదర్శి పోస్టర్ ఆవిష్కరణ**

**పీ4పై మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి జూమ్ కాన్ఫరెన్స్**

అమరావతి/తిరుపతి(విజయసారథి):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీ4 కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు ఐ యాం మార్గదర్శి బ్యాడ్జిని అధికారులు చంద్రబాబుకు అందించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి పీ4 కార్యక్రమంపై మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించగా తిరుపతి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐయాం మార్గదర్శి పోస్టర్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నాను. ఆ కుటుంబాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది. మార్గదర్శులు ముందుకు రావాలని పిలుపు ఇస్తున్న నేను.. చెప్పడమే కాదు.. ఆచరించి చూపాలని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నా. ఈ కుటుంబాల అభ్యున్నతి కోసం ప్రణాళిక రూపొందిస్తాను. ఐయామ్ ఏ మార్గదర్శి. సమాజంలో పేద-ధనికుల మధ్య అంతరాలు తగ్గించే ఇలాంటి కార్యక్రమాన్ని ఎక్కడా చేపట్టలేదు. గతంలో జన్మభూమి స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తే.. ఇప్పుడు పేదలను ఆదుకునేందుకు పీ4 అమలుకు ప్రణాళికలు చేపట్టాం. ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాం. పేదలకు చేయూతనిచ్చే పీ4 కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది" అని ముఖ్యమంత్రి చెప్పారు.నేటి బంగారు కుటుంబాలే... రేపటి మార్గదర్శులు"పీ4లో భాగంగా బంగారు కుటుంబాలుగా నమోదైన వారు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి. ఇవాళ్టి బంగారు కుటుంబాలు.. రేపటి మార్గదర్శులుగా ఎదగాలన్నదే నా ఆలోచన. సాయం పొందిన సాయం చేసేందుకు ముందుకు వస్తారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి. దీన్ని విజయవంతంగా అమలు చేయగలిగితే ఈ కార్యక్రమం శాశత్వంగా ఉండిపోతుంది. చాలా మందికి మంచి ఆలోచనలు ఉంటాయి.. ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యాలున్న వారు పేదరికం కారణంగా వెనుకబడిపోతున్నారు. ఇలాంటి వారికి చేయూతనిస్తే అద్భుతాలు సృష్టిస్తారు. ఎన్నో కార్యక్రమాలు చేసిన నాకు.. పీ4 కార్యక్రమం మనస్సుకు చాలా దగ్గరగా ఉంది" అని చంద్రబాబు అన్నారు.ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్.."బంగారు కుటుంబాలుగా నమోదైన వారి అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తాం. బంగారు కుటుంబాలు అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుంది.. వాళ్లు చేయగలిగే పనులేంటీ..? అనే అంశాలపై ఓ పది పాయింట్లతో కూడిన సర్వే చేపడుతున్నాం. వీరి అభివృద్ధికి ఏం చేస్తున్నామనే విషయాన్ని వివరించేందుకు ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక ప్రణాళికల ద్వారా వారి అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తాం. బంగారు కుటుంబాల స్థితిగతులపై ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష చేపట్టాలి." అని సీఎం అన్నారు.ఆగస్టు 15 నుంచి పీ4 ఫేజ్-1.ఆగస్టు 15 నుంచి పీ4 మొదటి విడత ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నా దగ్గర నుంచి ఎమ్మెల్యే వరకు పని చేయాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి క్షేత్ర స్థాయి ఉద్యోగి వరకు కృషి చేయాలి. బంగారు కుటుంబాలను.. మార్గదర్శులను గుర్తించే విషయంలో కొన్ని జిల్లాలు ఇంకా మెరుగ్గా పని చేయాలి. వచ్చే 15 రోజుల్లో దీని కోసం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో కసరత్తు చేయాలి. ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలి." అని సీఎం సూచించారు. జూమ్ కాన్ఫరెన్సు ద్వారా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. సీఎం స్ఫూర్తితో తాను కూడా ఐదు పేద కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ ప్రకటించారు. షాజహాన్ ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టిన ఈ తరహా కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు సహకరిస్తామని ప్రజా ప్రతినిధులు సీఎంకు హామీనిచ్చారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ నీలం సంజీవ రెడ్డి నైతిక నాయకత్వం, దార్శనిక అభివృద్ధికి ప్రతిబింబం

**:ప్రొఫెసర్ వై. వెంకట రామి రెడ్డి**




తిరుపతి(విజయసారథి):డాక్టర్ నీలం సంజీవ రెడ్డి నిజాయితీ, సమగ్రత మరియు ప్రజా సేవ పట్ల ఆయనకున్న అచంచలమైన నిబద్ధత భారతదేశంలోని ప్రస్తుత మరియు భవిష్యత్ తరాలకు ఒక మార్గదర్శిగా పనిచేస్తుందని, సమకాలీన పాలన యొక్క సంక్లిష్టతలను మనం బేరీజు వేసుకున్నప్పుడు, ఆయన వారసత్వం నుండి ప్రేరణ పొంది, నైతిక నాయకత్వం మరియు దార్శనిక అభివృద్ధి పట్ల ఆయన అంకితభావాన్ని అనుకరించడానికి కృషి చేయాలని ప్రొఫెసర్ వై. వెంకట రామి రెడ్డి అభిప్రాయపడ్డారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం లోని రాజనీతి మరియు ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం సహకారంతో, భారత గ్రామీణ అధ్యయనం మరియు పరిశోధన అకాడమీ (అగ్రశ్రీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ నీలం సంజీవ రెడ్డి స్మారక ఉపన్యాసంలో ప్రొఫెసర్ వెంకట రామి రెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రిగా వ్యవసాయ స్వభావాన్ని అర్థం చేసుకున్న డాక్టర్ నీలం సంజీవ రెడ్డి గ్రామీణాభివృద్ధి మరియు వ్యవసాయ పురోగతికి ప్రాధాన్యత ఇచ్చారని మరియు భారతదేశంలోని అన్నపూర్ణ రాష్ట్ర పరీవాహక ప్రాంతంగా వ్యవసాయ ఉత్పాదకతను పెంచే దృష్ట్యా నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రైతులకు సబ్సిడీలు అందించడం మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా విధానాలను సమర్ధవంతంగా అమలు చేశారని,నాగార్జున సాగర్ మరియు శ్రీశైలం వంటి మార్గదర్శక నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం నిజంగా ఆయన సమగ్ర ఆర్థిక అభివృద్ధి యొక్క దార్శనిక ప్రణాళిక మరియు అమలుకు ప్రబల నిదర్శనమని కొనియాడారుసర్పంచ్ నుండి రాష్ట్రపతి వరకు ప్రజా జీవితంలో ఉన్నత నైతిక ప్రమాణాలకు ఆయన చేసిన నిబద్ధతకు ఉదాహరణగా, భారతదేశం యొక్క 30వ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్ నీలం సంజీవ రెడ్డి సంపన్నమైన రాష్ట్రపతి భవన్ నుండి చిన్న నివాసానికి మారతానని మరియు 70 శాతం జీతం కోత తీసుకుంటానని ప్రకటించారని, ఈ అసాధారణమైన నిర్ణయం భారతదేశంలోని అభివృద్ధి చెందిన ప్రజల పట్ల రెడ్డి యొక్క కఠినత్వం మరియు సానుభూతికి ప్రతీకగా చరిత్రలో నిలిచిపోతుందని ప్రొఫెసర్ వెంకట రామి రెడ్డి వక్కాణించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సిహెచ్. అప్పారావు మాట్లాడుతూ, డాక్టర్ నీలం సంజీవరెడ్డి ఆనాడు దూర దృష్టితో స్థాపించిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఈనాడు తన 70 వసంతాల చరిత్రలో ఎందరో లబ్ద ప్రతిష్టులైన విద్యావేత్తలను అందించి, వెనుకబడిన రాయలసీమ జిల్లాలకే కాకుండా దేశ విదేశాలలో మహోన్నతమైన విశ్వవిద్యాలయంగా విరాజుల్లుతున్నదని స్పష్టం చేశారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలన ట్రిబ్యునల్ మాజీ అధ్యక్షుడు మరియు రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ జి. యతిరాజులు మాట్లాడుతూ, డాక్టర్ నీలం సంజీవరెడ్డి పేరిట స్మారక ఉపన్యాసం మరియు రాష్ట్ర పురస్కారాలను ఏర్పాటు చేసి రాష్ట్రానికి, దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా కార్యక్రమాలను నిర్వహిస్తున్న అగ్రశ్రీ సంస్థకు ఆర్థికంగా, మౌలికంగా, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో పాటు, పురస్కార గ్రహీతలు మరియు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తగిన ప్రోత్సాహకాన్ని అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సూచించారు.తదుపరి 2025 సంవత్సరానికి గాను డాక్టర్ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర పురస్కారాలను ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ అధ్యక్షుడు ఆచార్య వై వెంకట్రామి రెడ్డికి విశిష్ట రత్న; ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ బి శేషశైనా రెడ్డికి న్యాయ శిరోమణి; గీతం విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య ఎస్ దయానందకి విద్యా శిరోమణి; ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ జి వి పూర్ణచంద్ కి వైద్య శిరోమణి రాష్ట్ర పురస్కారాలను ముఖ్యఅతిథి ఆచార్య అప్పారావు బహుకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర పురస్కార గ్రహీతల గౌరవార్థం అగ్రశ్రీ సంస్థ ప్రచురించిన విశేష సంచికను అతిథులు ఆవిష్కరించారు.రాజనీతి మరియు ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం అధిపతి ఆచార్య బివి మురళీధర్ స్వాగత ఉపన్యాసంతో ప్రారంభమైన కార్యక్రమంలో డాక్టర్ నీలం సంజీవరెడ్డి స్మారకోపన్యాసం మరియు పురస్కారాల ఏర్పాటు లక్ష్యాలను అగ్రశ్రీ సంస్థ సంచాలకుడు డాక్టర్ డి సుందరరామ్ వివరించారు.వివిధ రాష్ట్రాల గవర్నర్లు మరియు ప్రముఖులు పంపిన సందేశాలను, పురస్కార గ్రహీతల బయోడేటా సమాచారాన్ని ఆకాశవాణి పూర్వ విశ్రాంత సంచాలకుడు శ్రీ ఏ మల్లేశ్వర రావు చదివి వినిపించారు.తిరుపతి నగరంలోని పుర ప్రముఖులు, విద్యావేత్తలు, న్యాయవాదులు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వివిధ విభాగాల అధ్యాపక, విద్యార్థిని విద్యార్థులు హాజరైన కార్యక్రమంలో అగ్రశ్రీ సంస్థ ఉపాధ్యక్షుడు డి. సాయి కుమార్ వందన సమర్పణ చేశారు.

# ఆరాధన ఉత్సవాల ఆహ్వాన పత్రికల అందజేత



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాలకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, డీఐజీ కోయ ప్రవీణ్, జాయింట్ కలెక్టర్, తదితర ముఖ్యమైన అధికారులను మఠాధికారులు ఆహ్వానించారు. మఠం ఏఏవో మాధవ శెట్టి, మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు వారికి ఆహ్వాన పత్రిక, జ్ఞాపిక, ప్రసాదాన్ని అందజేశారు. ఉత్సవాలు ఆగస్టు 8 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు.

# రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం వ్యూహాలు

**పర్యాటక శాఖ మాస్టర్ కార్డు వర్క్‌షాప్**

విజయవాడ,జూలై25:విభిన్న పర్యాటక ప్రక్రియల ద్వారా ఏపీకి వచ్చే పర్యాటకులకు అమూల్యమైన అనుభవాలు కల్పించడం, సాధారణ క్షణాలను అసాధారణ కథలుగా మలిచే సదుద్దేశంతో ప్రతి అమూల్యమైన అనుభవం జీవితకాలం నిలిచే జ్ఞాపకాలను సృష్టించడానికి విజయవాడ ఆటోనగర్ లోని ఏపీ పర్యాటక శాఖ కార్యాలయంలో మాస్టర్ కార్డు వర్క్‌షాప్ జరిగింది. మాస్టర్ కార్డు వర్క్ షాప్ ద్వారా రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, మార్గదర్శకాలు, విభిన్న పర్యాటక ప్రక్రియల ద్వారా పర్యాటకులకు అమూల్యమైన అనుభవాలు అందించేందుకు అవసరమైన విధానాలు రూపొందించడం, కార్డు హోల్డర్ల అభిరుచులు, ప్రపంచస్థాయి ఈవెంట్లను యాక్సెస్ చేయడానికి అవసరమైన అంశాలపై కీలక చర్చలు జరిగాయి. భవిష్యత్ అంతా టూరిజందే అని పేర్కొని అందుకు తీసుకోవాల్సిన చర్యలను సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి కందుల దుర్గేష్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ లు నిర్దేశించిన నేపథ్యంలో ఆ దిశగా పర్యాటక శాఖ కసరత్తు ప్రారంభించింది. ఈ క్రమంలో రాష్ట్ర పర్యాటక రంగానికి అద్భుతమైన ట్యాగ్‌లైన్, మంచి థీమ్ సిద్ధం చేసే అంశంపై చర్చించింది.. త్వరలోనే సంబంధిత ట్యాగ్ లైన్ సిద్ధం చేసి సెప్టెంబర్ లో జరిగే ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించాలని మాస్టర్ కార్డు వర్క్ షాప్ లో అధికారులు ప్రతిపాదించారు. అదే విధంగా సాంస్కృతిక, ఇతర మంత్రిత్వ శాఖ అధికారులతో సంబంధాలను సులభతరం చేయడం, ప్రభుత్వ యాజమాన్యంలోని ఛానెల్‌లలో సోషల్ మీడియా ప్రమోషన్‌కు మద్దతు కల్పించడం, పర్యాటకులు లీనమయ్యే అనుభవాలను రూపొందించడంలో సహకారం పొందడం, వారసత్వ ప్రదేశాలకు ప్రత్యేక ప్రాధాన్యతనివ్వడం, భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మాస్టర్ కార్డ్ హోల్డర్ల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పర్యాటకులకు అమూల్యమైన జ్ఞాపకాలను కల్పించడం, వారితో కలిసి పనిచేయడానికి తాము ఎదురుచూస్తున్నామని చెప్పడమే లక్ష్యంగా వర్క్ షాప్ జరిగిందని ఏపీటీ-డీసీ ఎండీ ఆమ్రపాలి కాట ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీ పర్యాటక రంగం వేగంగా వృద్ధి చెందుతుందని, త్వరలోనే దక్షిణాసియాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక విడిది కేంద్రంగా, ప్రధాన గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంగా పెట్టు-కున్నామన్నారు. అంతేగాక ఆంధ్రప్రదేశ్ పర్యాటక ఖ్యాతిని,సాంస్కృతిక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటాలన్న సదుద్దేశంతో మాస్టర్ కార్డు వర్క్ షాప్ జరిగిందని అధికారులు తెలిపారు. విభిన్న పర్యాటక అనుభవాల ద్వారా ఏపీకి వచ్చే పర్యాటకులకు మరుపురాని అనుభవాలు ఇవ్వడమే ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాంతాలను నాలుగు సర్క్యూట్ లను విభజించి సర్క్యూట్ లను పర్యాటక శాఖ రూపొందించింది. అందులో భాగంగా అరకు, వైజాగ్ రీజియన్ ద్వారా గిరిజన సంస్కృతిని పరిచయం చేయడం, గిరిజనులతో మమేకం అయ్యేలా, స్థానికంగా తయారయ్యే వస్తువులను పర్యాటకులు స్వయంగా వీక్షించే విధంగా ప్రణాళిక రూపొందించారు. ఉభయ గోదావరి సర్క్యూట్ ద్వారా గోదావరి బ్యాక్ వాటర్ అందాలు, కొబ్బరి చెట్ల మధ్య, బోటు-లో ప్రయాణ అనుభవాల కల్పన, సూర్యలంక, చీరాల సర్క్యూట్ ద్వారా తీర ప్రాంత జీవనం, మత్స్యకారుల జీవనశైలి, చేనేత వారసత్వ అనుభూతులను కల్పించాలని నిర్ణయించారు. తిరుపతి సర్క్యూట్ ద్వారా అధ్యాత్మిక అనుభవాలు, నేతన్నల జీవనశైలి, ప్రకృతి సహజ సిద్ధ ప్రాంతాల్లో గడపడం ద్వారా కలిగే అనుభూతులను పర్యాటకులకు కల్పించనున్నారు.సరైన మార్కెటింగ్ ప్రణాళిక, అన్ని బ్రాండింగ్ అవకాశాలను అందిపుచ్చుకునే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని, ఈ నేపథ్యంలో తమ భాగస్వామం అవసరమని మాస్టర్ కార్డు హోల్డర్లను అధికారులు కోరారు.ఈ సందర్భంగా వర్క్ షాప్ లో పాల్గొన్న అందరికీ ఎండీ ఆమ్రపాలి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ లో పాల్గొన్న మాస్టర్ కార్డు హోల్డర్లు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వర్క్ షాపు ద్వారా ఏపీ పర్యాటక శాఖ కల్పించిన అవగాహన, అందించిన అతిథ్యం, తమతో గడిపిన సమయానికి ధన్యవాదాలు తెలిపారు. ఇది గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. తమ మద్దతు, పూర్తి భాగస్వామ్యం అందిస్తామని హామీ ఇచ్చారు.వర్క్ షాప్ లో పర్యాటక శాఖ అధికారులు, మాస్టర్ కార్డు హోల్డర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంధ క్రీడాకారునికి ప్రోత్సాహం అందించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, డాక్టర్ రమేష్ నాథ్

### అంధ క్రీడాకారునికి సాయం అందించిన డాక్టర్ రమేష్ నాథ్



తిరుపతి(విజయసారథి):భారతదేశం గర్వించదగిన రీతిలో అంధ క్రీడాకారుడు ముప్పాళ్ళ శేషగిరి ఇటీవల జరిగిన జాతీయ స్థాయి గోల్బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చూపి సెప్టెంబర్ ఒకటి 2025న ఈజిప్టు దేశంలోని అలెగ్జాండ్రియా లో జరిగే అంతర్జాతీయ పోటీలకు ఎన్నికలుగా విదేశాలకు వెళ్లి క్రీడా పోటీలలో పాల్గొనడానికి శేషగిరి కి ఆర్థికంగా సాయమందించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ గారిని ఆంధ్ర ప్రదేశ్ అందులకు క్రీడా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెంచల నరసయ్య అభ్యర్థించగా ఈ విషయం రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల గారి దృష్టికి రాగా వెంటనే స్పందించిన రమేష్నాథ్ భారత దేశ జెండా అంతర్జాతీయ విని వీధులలో రెపరెపలాడడం మన దేశానికి గర్వకారణం అని ప్రత్యేక ప్రతిభావంతుడైన శేషగిరిని అభినందించి ప్రోత్సహించడం దేశభక్తునిగా నాకు గర్వంగా ఉందని సాయం అందిస్తానని ముందుకొచ్చి కలెక్టర్ గారి చేతుల మీదుగా ఒక లక్ష రూపాయలు చెక్కునందించి శుభాకాంక్షలు తెలియజేశారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

నంద్యాల(విజయసారథి):నంద్యాల జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి డా ఆర్ వెంకటరమణ ఆత్మకూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికముగా తనిఖీ చేయడమైనది. వైద్యాధికారులు మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది సమయ పాలన తప్పని సరిగా పాటించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. ఈ తనిఖీ లో భాగముగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లోని ఓపి విభాగాన్ని మరియు అక్కడ వున్నటువంటి రోగులకు,వారికి అందె సేవలు,చికిత్సలు,మందులు, వారి పట్ల వైద్యాధికారి మరియు వైద్య ఆరోగ్యసిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నారు, ఓపి విభాగములోని రికార్డులను మరియు రిపోర్టులను తనిఖీ చేయడమైనది. పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో జాతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ఐఇసి మెటీరియల్ ప్రదర్శన ను అవగాహన కొరకు ప్రజలకు మరియు రోగులకు అందుబాటులో ఉండే విధముగా ప్రదర్శించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. శివపురం గూడెం గ్రామం లో జరిగే సంచార చికిత్స కార్యక్రమాన్ని ఆకస్మికముగా తనిఖీ చేయడం




జరిగినది. సంచార చికిత్స కార్యక్రమములో మందులను మరియు రికార్డులను తనిఖీ చేసి రోగులకు అందె సేవల మీద ఆరా తీయడమైనది. రోగులకు సేవలు అందించడములో ఎటువంటి నిర్లక్ష్యం వహించినచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్యాధికారులకు, సచివాలయ ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా కార్యకర్తలకు ఆదేశాలు జారీచేయడమైనది. మరియు శివపురం గూడెం గ్రామములో ఫ్రై డే ? డ్రై డే కార్యకమాన్ని పర్యవేక్షించడమైనది. ఫ్రై ? డే మరియు డ్రై డే కార్యక్రమాన్ని పటిష్టంగా అమలుచేయవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది, ఆబా గుర్తింపు కార్డు, పీఎంజేఏవై పథకాల లబ్ది అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. ఎన్సిడి- సిడి సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేసి మరియు సర్వే నిర్వహించడం లో నిర్లక్ష్యం వహించినచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది.

## రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలి

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ

అనంతపురం(విజయసారథి):రోడ్డు భద్రతా పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగాతరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా రోడ్డు భద్రతా జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తరుచుగా రోడ్డు ప్రమాదాలు (బ్లాక్ స్పాట్లు) జరిగే ప్రాంతాలను సంబంధిత శాఖాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయా ప్రాంతాలలో ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలనుతెలుసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో కచ్చితంగా సీసీ కెమెరాలు, స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డ్ లను ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ఆటోలు, వాహనాలు ఓవర్ లోడింగ్ తో వెళ్లకుండా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. నేషనల్ హైవే, ఎన్ హెచ్ రోడ్లు సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ డ్రైవింగ్ అతివేగంగా వెళ్లేవాలను గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి గ్రామ, మండల స్థాయిలో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో కమిటీ ఆదేశించిన అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యల వివరాలను డిటిసి వీర్రాజు సమావేశంలో వివరించారు. ప్రతినెల మూడవ వారంలో డివిజన్ స్థాయి అధికారులు రోడ్డు భద్రతపై సమావేశాలు నిర్వహించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. జూలై 22, 2025 వరకు, హెల్మెట్ ధరించడం ఉల్లంఘించినందుకు 112 కేసులు, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్లనుఉపయోగించినందుకు 158 కేసులు, డాక్యుమెంట్ లేకుండా , డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీలు చూపించకపోవడం ఉల్లంఘించినందుకు 5,556 కేసులు, మద్యం సేవించి వాహనం నడిపినందుకు 120 కేసులు నమోదు చేసినట్లు ఆయా శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి వివరించారు. మొత్తం 15,157 మోటార్ వాహనకేసులు నమోదు జరిగాయని మరియు రూ. 20,44,095/- జరిమానా 5044 చలాన్లు వసూలు చేయబడినట్లు మరియు చెల్లింపు మొత్తం రూ. 5,85,740 దాకా జరిగాయని తెలిపారు. ఆర్టీవో, జాతీయ రహదారులు, పోలీసు, నేషనల్ హైవే మరియు మున్సిపల్ శాఖ అధికారులు సమన్వయంతో పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిటిసి వీర్రాజు, ఎస్ఈ ఆర్ఎం ఏపీఎస్ఆర్టీసీ సుమంత్, మున్సిపల్ కమిషనర్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధన మహోత్సవాలకు జిల్లా కలెక్టర్ ను ఆహ్వానించిన రాఘవేంద్ర స్వామి సన్నిధి ముఖ్యులు



కర్నూలు విజయసారథిశ్రీ రాఘవేంద్ర స్వామి వార్ల 354 వ ఆరాధన మహోత్సవాలు 08 ఆగస్ట్ 2025 నుండి 14ఆగస్ట్ 2025 వరకు నిర్వహించనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాషా గారిని ఆహ్వానించిన మఠం అసిస్టెంట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎల్. మాధవ శెట్టి, మఠం మేనేజర్ ఎస్. కె. శ్రీనివాస రావు, సూపరిండెంట్ అనంత పురాణిక్ గార్లు.

## పరిశ్రమల స్థాపన వల్లనే ఆర్థిక ప్రగతి సాధ్యం

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ

అనంతపురం(విజయసారథి):జిల్లాలో విస్తృతంగా పరిశ్రమల స్థాపన జరగాలని తద్వారా ఆర్థిక ప్రగతి సాధించవచ్చునని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 60 వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డి ఐ ఏ పి సి ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్



ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న పథకాల గురించి కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. గత నెల లో జరిగిన సమావేశం నుంచి ప్రస్తుతం ఏక గవాక్ష విధానంలో 224ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోగా 25 దరఖాస్తులను ఆమోదించారు. మిగిలిన 16 దరఖాస్తులను కూడా సత్వరమే పరిశీలించి వాటిని కూడా ఆమోదించాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. సింగల్ విండో పోర్టల్ లోపారిశ్రామికవేత్తలు దరఖాస్తులు చేసుకున్న అనుమతులను నిర్ణిత సమయంలో ఆమోదించాలని జిల్లాలో 20 20- 20 23 మరియు 20 23- 27 పాలసీలో 13 యూనిట్లకు గాను రూ. 230 లక్షల 54,540 సబ్సిడీ మంజూరుకు సమావేశంలో ఆమోదం తెలిపారు. పీఎం ఈజీపి పథకం ద్వారా లబ్ధి పొంది విజయవంతంగా నడుస్తున్న వారి విజయగాథలు క్రోడీకరించిన వాటిని జిల్లా పరిశ్రమ శాఖ అధికారి కలెక్టర్ కు అందజేయగా దీనిపై ఇన్చార్జి కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ను ఉద్దేశించి మాట్లాడుతూజిల్లాలోఎంఎస్ఎంఈపార్కులో ఏర్పాటు చేయడానికిఅనువైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబుద్వారా యువతకు టెక్నాలజీ ట్రాన్స్ఫర్ మరియు స్కిల్ ట్రైనింగ్ ఇచ్చే విధంగా ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, ఏడి రాజశేఖర్ రెడ్డి, వాణిజ్య శాఖ కృష్ణారెడ్డి, ఆర్టీవో వీర్రాజు, ఏపీఐఐసీ మేనేజర్ మల్లికార్జున, డిఎస్ డి ఓ ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి ఏఐఎస్ఎఫ్


మంత్రాలయం(విజయసారథి):అఖిల భారత విద్యార్థి ఆధ్వర్యంలో, మంత్రాలయం మండల కార్యాలయం నందు జరిగిన సర్వసభ్య సమావేశానికి విచ్చేసినటువంటి జాయింట్ కలెక్టర్ భరద్వాజ్ ని ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు.దీని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు థామస్ మాట్లాడుతూ స్థానిక హాస్టల్ నందు అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయి ఆ సమస్యలపై అనేకసార్లు విన్నవించిన ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బీసీ హాస్టల్ నందు త్రాగు



నీటి సమస్య అధికంగా ఉంది సరైన మౌలిక సదుపాయాలు కూడా లేని పరిస్థితి కావున సబ్ కలెక్టర్ స్పందించి విద్యార్థులకు చేసి సరైన మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల ఆదుకోవాల్సిందిగా వారు కోరారు అనంతరం జాయింట్ కలెక్టర్ భరద్వాజ్ కి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనకు అందరూ భాగస్వాములు కావాలి

### ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్




మంత్రాలయం(విజయసారథి):పేదరిక నిర్మూలనకు పి-4 విధానం ? సమాజ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మంత్రాలయం మండల పరిషత్ కార్యాలయం నందు స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలన పి 4 (ప్రభుత్వ - ప్రైవేట్ - ప్రజల - భాగస్వామ్యం) విధానంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్పంచులు, ఎంపిటిసి, వార్డు మెంబర్స్, పరిశ్రమ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ...సమాజంలోని పేద, నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయడం. ఇందుకోసం ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ రంగం మరియు ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న 20 శాతం సంపన్నులు అట్టడుగున ఉన్న 10 శాతం నిరుపేద కుటుంబాలకు వ్యక్తిగతం, కుటుంబం, సంస్థ లేదా సామాజిక రూపంలో సహాయం చేయాలని సూచించారు. మంత్రాలయం నియోజకవర్గంలో మొత్తం 7,044 కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నాయని ఇప్పటికే 3,258 బంగారు కుటుంబాలు మరియు 581 మార్గదర్శకులను గుర్తించి పి4 విధానం కింద సమన్వయం చేస్తున్నామని తెలిపారు. పి4 విధానాన్ని విజయవంతం చేసి నియోజకవర్గ ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించడం ముఖ్యమని, ఇది ముఖ్యమంత్రి దూరదృష్టి యుక్త ఆలోచన అని అన్నారు. సమాజంలో సహాయం చేసే మనసు ఉన్న చాలా మంది ఉన్నారని వారు ఈ యెక్క అవకాశాన్ని ఉపయోగించుకొని ఆర్థిక, సామాజిక , నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు.

## వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

### జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

**ఉల్లాస్ పథకం పై జేసీ అదితి సింగ్ అధ్యక్షతన జిల్లాస్థాయి కన్వర్జన్స్ సమావేశం**

**అక్షర ఆంధ్ర పథకం లో భాగంగా జిల్లాలో 1,01465 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని లక్ష్యం**

**జులై 25 నుంచి ఆగస్టు 2 వరకు జిల్లాలో నిరక్షరాస్యత సర్వే**

**ఆగస్టు 7 వ తేదీ నుండి ఉల్లాస్ శిక్షణ తరగతులు ప్రారంభం.**

వైయస్సార్ కడప(విజయసారథి):నిరక్షరాస్యులైన వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం లో భాగంగా ఉల్లాస్ పథకాన్ని రూపొందించినట్లు జేసీ అదితి సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో అడల్ట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ ఉల్లాస్ పథకం పై జేసీ అదితి సింగ్ అధ్యక్షతన జిల్లాస్థాయి కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జేసీ అదితి సింగ్ మాట్లాడుతూ దేశంలో 2029 సంవత్సరం నాటికి 100%అక్షరాస్యతను సాధించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తున్నాయని అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అక్షర ఆంధ్ర పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. 15- 59 సం. మధ్య వయసు ఉండి చదువు ఆపేసిన లేదా చదువుకొని పెద్దలను గుర్తించి అక్షరాస్యతను అందించి వారికి ప్రాథమిక విద్య, డిజిటల్ విద్య, మరియు ఆర్థిక విద్యను వాలంటీర్ టీచర్ ద్వారా అందించడమే ఉల్లాస్ పథక లక్ష్యమని తెలిపారు. గత 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 23,170 మంది నిరక్షరాస్యులను లక్ష్యంగా నిర్దేశించుకోగా అందులో 87% ఉత్తీర్ణత సాధించామన్నారు. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలోని నిరక్షరాస్యులను గుర్తించడానికి రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మందిని లక్ష్యంగా పెట్టుకోగా జిల్లాలో మొత్తం 1,01465 మంది నిరక్షరాస్యులను గుర్తించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇందులో డిఆర్డిఏ నుంచి 69,332 మంది మహిళలు, ఉపాధి హామీ కూలీల నుంచి 12,892 మంది పురుషులు, అర్బన్ లో మెప్మా నుంచి మహిళలు, పురుషులు కలిపి 19241 మందిని లక్ష్యంగా గుర్తించామని వారిపై దృష్టి సారించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈనెల జులై 25 నుంచి ఆగస్టు 2 వరకు డిఆర్డిఏ క్లస్టర్ కోఆర్డినేటర్, మెప్మా ఆర్పీలు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది,విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో నిరక్షరాస్యుల సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. డి ఆర్ డి ఏ, జిల్లా విద్యాశాఖ, ఎన్ ఆర్ ఈ జి ఎస్, మెప్మా,ఐసిడిఎస్, గ్రామీణ, వార్డు సచివాలయ సిబ్బంది, సమన్వయ సహకారంతో పనిచేయాలని సూచించారు. ఈ పథకం ద్వారా గుర్తించబడిన నిరక్షరాస్యులను వచ్చేనెల ఆగస్టు 7వ తేదీ నుంచి ఫిబ్రవరి నెల వరకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు, ప్రాథమిక విద్య,నిరంతర విద్య వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేకంగా ఆర్థిక,డిజిటల్, క్రియాత్మక టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వీడియోల ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణా తరగతులు ఎంపిక చేసిన అంగన్వాడీ కేంద్రాలు, ప్రైమరీ పాఠశాలలలు, కమ్యూనిటీ కేంద్రాలలో ఆరు నెలల పాటు సాయంత్రం వేళల్లో నిర్వహించబడతాయని తెలిపారు. శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న వారికి వచ్చే సంవత్సరం మార్చి నెలలో అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ద్వారా సర్టిఫికెట్స్ లు అందజేస్తామని తెలిపారు. అలాగే ఎంపీడీవోలు ఎంఈవోలు, మున్సిపల్ కమిషనర్, సిటీ మిషన్ మేనేజర్స్, మరియు అడల్ట్ ఎడ్యుకేషన్ సిబ్బంది కి ఈ నెల 29వ తేదీన జిల్లా స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను, ఆగస్టు మొదటి వారంలో వాలంటీర్స్ టీచర్స్ విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్, క్లస్టర్ కోఆర్డినేటర్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్, విలేజ్ వార్డ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు మండల స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తామని తెలిపారు. ఈ పథకానికి సంబంధించి జిల్లా స్థాయి కమిటీలో చైర్మన్ గా జిల్లా కలెక్టర్ వ్యవహరించనున్నారని, మెంబర్ కన్వీనర్ గా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్,



సభ్యులుగా జెడ్పి సీఈవో,డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్,ఉమెన్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్,డిపిఓ, డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, డి పి ఆర్ ఓ, జి ఎస్ డబ్ల్యు ఎస్ అధికారులు ఉంటారని తెలిపారు. అలాగే మండల స్థాయిలో ఎంపీడీవోలు, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు చైర్మన్లుగా ఇతర సభ్యులు ఉంటారని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఎం .వి సుబ్బారెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, డిఆర్డిఏ, డీఈఓ, జి ఎస్ డబ్ల్యు ఎస్, డ్వామా, జిల్లా పరిషత్, మెప్మా,జిల్లా పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com